RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 165 పేజీలు: 08 ఆదివారం30 నవంబర్2025



## మేం కలిసి పనిచేస్తాం

### క్యాంపు రాజకీయాలు లేవు..

ప్రజా గొంతుక డెస్క్ సీఎం సిద్దరామయ్యకు మధ్య విబేధాలు లేవన్నారు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్. ఇద్దరం కలిసి పనిచేస్తామని చెప్పారు.హైకమాండ్ నిర్ణయాన్ని శిరసావహిస్తామని ఈ సందర్భంగా డీకే శివకుమార్ చెప్పారు. అందుకు విరుద్ధంగా ఒక్క మాట కూడా మాట్లాడమని అన్నారు. బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ లో కర్ణాటక ప్రధాన్యాలపై చర్చించినట్లు చెప్పారు. తమ ఇద్దరి మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ లేవన్నారు సీఎం సిద్ధరామయ్య. తాము హైకమాండ్ నిర్ణయాన్ని గౌరవిస్తామని సీఎం సిద్ధరామయ్యచెప్పారు

# రాజీవ్ విగ్రహాన్ని బరాబర్ తీసేస్తాం

ప్రజా గొంతుక డెస్క్ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తీసి తల్లి తెలంగాణ విగ్రహం బరాబర్ పెడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు స్పష్టం చేశారు.పీసీసీ కాంగ్రెస్ అధ్యక్షులు ఉద్యమ కాలంలో ఎక్కడున్నారో ఎవరికీ తెలియదని విమర్శించారు. ఆయన కూడా ఈ రోజు తెలంగాణ ఉద్యమం గురించి కేసీఆర్ దీక్ష గురించి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. కేంద్రంలో, రాష్ట్రంలో అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీనే స్వయంగా తెలంగాణ ఏర్పాటు ప్రకటన చేస్తూ కేసీఆర్ ప్రాణం ముఖ్యమైందని దీక్ష విరమించాలని వేడుకున్న విషయాన్ని కాంగ్రెస్ నేతలకు కేటీఆర్ గుర్తు చేశారు



## అమరావతి పేరిట రియల్ ఎస్టేట్ మాఫియా




ప్రజా గొంతుక డెస్క్ రాజధాని అమరావతి పేరిట చంద్రబాబు రియల్ ఎస్టేట్ లూటీ జరుగుతోందని.. రియల్ ఎస్టేట్ మాఫియా పెట్రేగిపోతుందని కాంగ్రెస్ పార్టీ ఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. 11 ఏళ్ల తరువాత కూడా పిచ్చి మొక్కలే కనిపిస్తున్నాయి. ఒక్క కిలోమీటర్‌లో కూడా అభివృద్ధి అనేది లేదు' అని షర్మిల తెలిపారు.

## సిమ్ లేకుండా వాట్సాప్ ఇక పని చేయదు

ప్రజా గొంతుక డెస్క్ సోషల్ మీడియా యాప్స్ వాడాలంటే తప్పనిసరిగా ఫోన్‌లో సిమ్ ఉండేలా భారత టెలికమ్యూనికేషన్ విభాగం నిబంధనలు తెచ్చింది. ఈ మేరకు టెలికాం కంపెనీలకు ఆదేశాలు జారీ చేసింది. ఇక నుంచి సిమ్ లేకుండా వినియోగదారులకు సేవలు అందించే విధానానికి స్వస్తి పలకాలని తెలిపింది. ఇందుకోసం టెలికమ్యూనికేషన్ సైబర్ సెక్యూరిటీ సవరణ నియమాలు, 2025ను నోటిఫై చేసింది. వాట్సాప్, టెలిగ్రామ్, సిగ్నల్, అరట్టై, స్నాప్‌చాట్, షేర్‌చాట్, జియోచాట్, జోష్ వంటి సంస్థలకు టెలికమ్యూనికేషన్ విభాగం ఆదేశాలు జారీ చేసింది.






## సర్పంచ్ కోసం ఎస్ఐ ఉద్యోగానికి రాజీనామా

ప్రజా గొంతుక డెస్క్ సర్పంచ్గా పోటీ చేసేందుకు ఓ ఎస్సై తన ఉద్యోగాన్ని వదులుకున్నారు.కోదాడ మండలం గుడిబండ గ్రామానికి చెందిన పులి వెంకటేశ్వర్లు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు. తమ గ్రామంలో సర్పంచ్గా పోటీ చేసేందుకు తన ఉద్యోగానికి పదవీవిరమణ చేశారు. గ్రామ అభివృద్ధి కోసమే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

## సోలార్ పవర్ కొనుగోలుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం



ప్రజా గొంతుక డెస్క్ 3000 మెగావాట్ల సోలార్ పవర్ కొనుగోలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 5 ఏళ్ల పాటు టెండర్ల ద్వారా సోలార్ పవర్ సేకరించనుంది.సోలార్ పవర్ కొనుగోలు చేయాలంటే 25 ఏళ్ల అగ్రిమెంట్ చేసుకోవాల్సి ఉంటుందని, ఇప్పటికైనా విద్యుత్ ఉత్పత్తిని పెంచుకోకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తును బ్యాటరీ స్టోరేజ్, పంప్డ్ స్టోరేజుల్లో అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో 12 ప్రాంతాల్లో పంప్డ్ స్టోరేజ్ పాయింట్లకు అవకాశం ఉందని, పంప్డ్ స్టోరేజ్ కు తెలంగాణ అనుకూలమైన రాష్ట్రమని, రాష్ట్రానికి కావాల్సిన నీరు (వాటర్), శక్తి (ఎనర్జీ) పుష్కలంగా ఉన్నాయని చెప్పారు. ప్రపంచంతో పోటీపడే విధంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ప్రజా సమస్యల పట్ల నిబద్ధతతో పనిచేసేవారిని గెలిపించాలి




ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట స్థానిక సంస్థల ఎన్నికల్లో డబ్బు మద్యం ఇతర ప్రలోభాలతో ఓట్లు దండుకొని గెలువాలనుకునే అభ్యర్థులను ఓడించి గ్రామ ప్రజా సమస్యలపై అవగాహన కలిగి పరిష్కారం కోసం నిబద్ధతతో నిలబడి పోరాడే వారిని సర్పంచులుగా వార్డు మెంబర్లుగా ఎన్నుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ కోరారు.ఎంసిపిఐ(యు) చెన్నారావుపేట మండల సమావేశం కామ్రేడ్ మహమ్మద్ గోర్మియా అధ్యక్షతన పాపయ్య పేట గ్రామంలో జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పాలక పార్టీలు రాజకీయాలను వ్యాపారంగా మార్చి ఓటర్లను అంగట్లో సరుకులాగా కొనుగోలు చేసి గెలిచి ప్రజలను నిండా ముంచుతున్నారని ఈ క్రమంలో ప్రజా సమస్యలను విస్మరించి సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్నారని అలాంటి ప్రలోభ పెట్టే అభ్యర్థుల పట్ల గ్రామీణ ప్రజలు ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గ్రామాల్లో సమస్యలు పేరుకు పోవడానికి పాలకుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని స్థానిక సంస్థలకు తగినన్ని నిధులు కేటాయించకుండా స్థానిక సంస్థలను నిర్వీర్యపరుస్తున్నారని ఇలాంటి పరిస్థితుల్లో స్థానిక సమస్యలపై అవగాహన చిత్తశుద్ధి నిజాయితీ కలిగిన అభ్యర్థులను సర్పంచులుగా వార్డు మెంబర్లుగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ వ్యవస్థను పటిష్ట పరిచే విధంగా స్థానిక సంస్థలకు ప్రత్యక్షంగా 50 శాతం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. లేకపోతే గ్రామాల అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. కొత్తగా ఎన్నికయ్యే అభ్యర్థులు రాజకీయాలకతీతంగా గ్రామాల అభివృద్ధి కోసం పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందని అందుకని ప్రజా సమస్యల పరిష్కార కోసం నికరంగా నిలబడే ఎంసిపిఐ(యు) బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న మండల కన్వీనర్ జన్ను రమేష్ కో కన్వీనర్ అబ్బదాసి అశోక్ మండల నాయకులు మొర్రి శ్రీను రాజిరెడ్డి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభ ఏర్పాట్లలో భాగంగా సభ స్థలాన్ని మరియు హెలిపాడ్ ల్యాండింగ్ స్థలాలను పరిశీలించిన ఎమ్మెల్యే దొంతి



ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట నర్సంపేట పట్టణంలోని పాకాల రోడ్ లో దామర చెరువుకు ఎదురుగా ఉన్న జిల్లా మెడికల్ కాలేజీ ఎదురుగా డిసెంబర్ 5వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొనే బారి బహిరంగ సభ నిర్వహించే స్థలాన్ని మరియు హెలిపాడ్ ల్యాండిగ్ స్తలాలను పరిశీలించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి, మాధవ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# స్థానిక సంస్థ ఎన్నికలలో కాషాయం జండా ఎగరాలి.అన్ని స్థానాలలో పోటీకి సిద్ధం-మండల అధ్యక్షులు చల్లా నాగులు.ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ:రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలలో పోటీకి సిద్ధంగా ఉన్నామని తల్లాడ మండల అధ్యక్షుడు చల్ల నాగులు తెలిపారు. శనివారం అధ్యక్షుడు చల్ల నాగుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు హాజరై నాయకులకు దిశ నిర్దేశం చేశారు. రానున్న పంచాయతీ ఎన్నికలలో పంచాయతీ నుంచి బిజెపి పార్టీ ప్రతిష్టకు కావలసిన పనులు చేశారు. అధ్యక్షుడు చల్లా నాగులు మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలలో బిజెపి పార్టీ ఎమ్మెల్యే స్థానాలలో పోటీకి సిద్ధంగా ఉందని, మండల ప్రజలు బిజెపి పార్టీ పట్ల సానుకూలంగా ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తలు స్థానిక సంస్థలలో విజయం కోసం కృషి చేయాలని పార్టీ ప్రతిష్టకు మరింత సాయ సహకారాలు అందించి మండలంలో కాషాయం జెండా ఎగరాలని పంచాయతీలకు నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచే నిధులు వస్తాయని బిజెపి పార్టీని పంచాయతీలలో గెలిపిస్తే మరింత వేగవంతంగా అభివృద్ధి చెందుతాయాని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గన్న మిశ్రా జిల్లా కార్యదర్శి సురేందర్ రెడ్డి జిల్లా కౌన్సిల్ నెంబర్ గాదె కృష్ణారావు మండల ప్రధాన కార్యదర్శి రాయల రమేష్, పెరికకిరణ్ ఉపాధ్యక్షులు వేము రజిత మండల కార్యదర్శిగా చల్ల నరేష్ తమ్మిశెట్టి కృష్ణ మండల నాయకులు చౌడ నాగేశ్వరరావు కటిక నరసింహారావు మర్సకట్ల బాబురావు,సాయి కృష్ణ సంగీతం సాయి చందు గుండెల గురునాథ మండల నాయకులు పాల్గొనడం జరిగింది



# మూకర మాణిక్యమ్మ గారి దశదిన కార్యక్రమానికి హాజరైచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండలం నారాయణపురం గ్రామస్తులు కీ "శే" మూకర మాణిక్యమ్మ గారి దశదిన కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ గారు హాజరై మూకర మాణిక్యమ్మ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులందరికీ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తల్లాడ నారాయణపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు , అభిమాన కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో మద్యం డబ్బులు నివారించాలి



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 29 నవంబర్ 2025. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వరంగల్ జిల్లాలోని స్థానిక ఎన్నికల్లో మద్యం డబ్బులకు మరియు ఎలాంటి ప్రలోభాలకు లోని కాకుండా నిస్వార్థంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్ కోరారు.

# జిల్లా కార్యాలయంలో ఘనంగా దీక్షా దివస్



కుత్బుల్లాపూర్ నవంబర్ 29 ( ప్రజా గొంతుక )బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో గండిమైసమ్మలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఏమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద్, మాధవరం కృష్ణా రావు , బండారి లక్ష్మా రెడ్డి , మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రావు, మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ జిల్లా తాజా మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు తదితరులు పాల్గొన్నారు.




# పుట్టినరోజున మహాత్మా జ్యోతిబా బాలికల గురుకుల పాఠశాలలో ఛార్జింగ్ లైట్లు బహుకరణ చేసిన విద్యార్థిని .....బల్మూరు చందన

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ షేక్ షాకీర్:హాలియా: నవంబర్:29 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీకి చెందిన బల్మూరు శ్రీశైలం కుమార్తె బల్మూరు చందన మహాత్మా జ్యోతిబా బాలికల గురుకుల పాఠశాలలో 9వ తరగతి విద్యాభ్యాసం కొనసాగిస్తుంది. అయితే ఆమె పుట్టినరోజు సందర్భంగా తను చదివే స్కూల్ కు కంపెనీ ఛార్జింగ్ లైట్లు బహుమతిగా అందజేశారు. అందుకు అట్టి స్కూల్ ప్రిన్సిపల్ మేడం స్వీకరిస్తూ వారు కొన్ని సూచనలు చెప్పారు. తల్లిదండ్రులు ఎవరైనా మీ యొక్క పిల్లల పుట్టిన రోజు సందర్భంగా కేకులు మరియు చాక్లెట్లు పంచడం వలన పిల్లలు మరియు పెద్దలు అనారోగ్యం పాలవుతారు,కాబట్టి అందుకోసం మీరు ఖర్చు చేసేడబ్బును మీ పిల్లలు చదివే స్కూల్ కోసం ఏదైనా ప్రతినిత్యం అవసరం ఉండే పరికరాలను బహుమతిగా ఇస్తే ప్రతిరోజు ఆ బహుమతిని చూసినప్పుడల్లా మీ పిల్లలు ఎంతో సంతోషపడతారు. మరియు దానివలన పాఠశాలకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రిన్సిపల్ తెలియజేశారు,ఇట్టి కార్యక్రమంలో హాలియా మున్సిపాలిటీ జ్యోతిబా బాలిక గురుకుల పాఠశాల టీచర్లు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



# దీక్షా దివాస్ రోజును స్మరించుకున్న బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడుబాల్నే వెంకన్న.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 29 నవంబర్ 2025.నర్సంపేట గౌరవ మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు..,చెన్నారావుపేట మండల పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా దీక్ష దివాస్ కార్యక్రమం నిర్వహించి కేసీఆర్ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న .ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న మాట్లాడుతూ దీక్షా దివాస్ తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన చారిత్రకమైన రోజు అని , గల్లీ గల్లీని కదిలించి, ఢిల్లీని ఉరికించిన దీక్ష అని పేర్కొన్నారు.కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో.. అంటూ 2009, నవంబర్ 29న తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమనేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు అని అన్నారు.తెలంగాణ గతిని మార్చిన దీక్ష దివాస్ నేటితో 16 సంవత్సరాలు పూర్తి చేసుకుంది అని తెలిపారు.తెలంగాణ స్వరాష్ట్ర పోరాటానికి సగర్వంగా జై కొడుతూ,కేసీఆర్ గారి అద్భుత పోరాటా స్ఫూర్తిని స్మరించుకుందాం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మురహరి రవి, మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య , సొసైటీ డైరెక్టర్ జున్నుతుల మహేందర్ రెడ్డి , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ , అనుముల కుమారస్వామి , కొండవీటి ప్రదీప్ కుమార్ , మండల ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్ , బానోత్ గణేష్ , మాదారపు శ్రీనివాస్ , మండల యూత్ ప్రెసిడెంట్ మంచోజు మనోజ్ , మాజీ సర్పంచులు కుండే మల్లయ్య , హంస విజయరామరాజు , మండల నాయకులు ములుక సాంబయ్య కవి , గట్ల రాంబాబు , కిష్టయ్య , గ్రామ పార్టీ అధ్యక్షుడు కందగట్ల సాంబయ్య , మెడబోయిన కుమారస్వామి , మూడు రమేష్ , మండల సోషల్ మీడియా ఇన్చార్జి బోడ మురళి నాయక్ , గుడిసెల సురేందర్ , బాపూరావు , మహమ్మద్ బాసు , ధోనిమనమ్మ , బాపు , యూత్ నాయకులు దాసరి రామ్ పటేల్ , మురహరి వంశి , గట్టు విష్ణు , పాలకుర్తి వెంకన్న , సూరయ్య వీరస్వామి చిరంజీవి మాదారపు నరసయ్య , మంద చిన్ను , నవీన్ , మండల మాజీ ప్రజాప్రతినిధులు , మాజీ సర్పంచులు. మాజీ ఎంపిటిసిలు , మండల కమిటీ సభ్యులు , మాజీ వార్డ్ మెంబర్లు , మండలం నాయకులు. అన్ని గ్రామా పార్టీ అధ్యక్షులు.గ్రామ పార్టీ నాయకులు.కార్యకర్తలు. పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి మంచిర్యాల ఎమ్మెల్యే. కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట్ శనివారం ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు ఐబీ గెస్ట్ హౌస్ లో హాజీపూర్, లక్షెట్టిపేట్ , దండేపల్లి మండలాల గ్రామాలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను ప్రకటించి, 61 గ్రామాల సర్పంచ్ అభ్యర్థులను ప్రకటించినరు ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నా ఆరోగ్యం కోసం ప్రత్యేక పూజలు చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు, వైద్యపరమైన సహాయ సహకారాలు అందించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంత్రుల బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, అభివృద్ధి విషయంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో మంచిర్యాల నియోజకవర్గం ఉండేలా ముందుకు సాగుతున్నాం అని రానున్న సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకుందామని రాష్ట్రానికి ఆదర్శంగా నిలుద్దామని మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేద్దామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# టైమ్ పాఠశాల విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అగ్నిమాపక కేంద్రం సందర్శన



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/షేక్ షాకీర్: హాలియా: నవంబర్: 29 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా టైమ్ స్కూల్ ప్రాథమిక స్థాయి ప్రీ ప్రైమరీ విద్యార్థులను పాఠ్య ప్రణాళికలో భాగంగా సమీపంలోని హాస్పిటల్ మరియు ఫైర్ స్టేషన్కు విద్యా సందర్శన ఫీల్డ్ ట్రిప్ కు తీసుకెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమం ద్వారా చిన్నారులు కమ్యూనిటీ హెల్పర్స్ యొక్క సేవలు,వారి రోజువారీ పనులు, మరియు సమాజానికి వారు అందించే సహకారం గురించి ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం లభించింది.మొదట పిల్లలు హాస్పిటల్ను సందర్శించి అక్కడి వైద్యులు, నర్సులు, ఆరోగ్య సిబ్బందితో మాట్లాడారు. చిన్నారులకు వారు చేసే సేవలు ఎలా ఉంటాయో సిబ్బంది సులభంగా వివరించారు.తరువాత ఫైర్ స్టేషన్ను సందర్శించి అగ్నిమాపక సిబ్బంది ఉపయోగించే పరికరాలు, ఫైర్ ట్రక్ పని విధానం, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందిస్తారో విద్యార్థులకు చూపించారు.పిల్లలు ఎంతో ఆసక్తిగా వీటన్నింటిని అభ్యసించారు.ఈ విద్యా ప్రయాణం చిన్నారుల్లోసమాజ సేవకులపై గౌరవభావంధైర్యం, అవగాహనపర్యవేక్షణ %డ% పరిశీలనఅనేవి పెంపొందించడమే కాకుండా, పుస్తకాల్లో చదివిన విషయాలను ప్రత్యక్ష అనుభవంగా మార్చింది.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన అధ్యాపకులు, తల్లిదండ్రులు, హాస్పిటల్ సిబ్బంది, ఫైర్ స్టేషన్ అధికారులు అందరికీ మా పాఠశాల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## వ్యవసాయ శాఖఅధికారి శ్రీ .పుల్లయ్య మరియు మండల వ్యవసాయ అధికారి తాజుద్దీన్ ఆధ్వర్యంలో తల్లాడ యందువరి పంట అవశేషాలను తగలబెట్టకుండా రైతులకు అవగాహన



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండల రైతులకు తెలియజేయునది ఏమనగా, వరి పంట అవశేషాలను పొలాల్లో తగలబెట్టడం పర్యావరణం, నేల ఆరోగ్యం మరియు ప్రజారోగ్యంపై తీవ్రమైన ప్రభావాలను కలిగిస్తుంది. పంట కాడలను కాల్చడం వల్ల కలుగు ముఖ్యమైన నష్టాలు క్రింది విధంగా ఉన్నాయి:1. నేల నాణ్యత దెబ్బతినడంపొలాల్లో ఉండే లాభదాయక సూక్ష్మజీవులు, పురుగులు నశించడం వల్ల నేల ఆర్గానిక్ కార్బన్ తగ్గిపోతుంది. ముఖ్యమైన పోషకాలు (%చీూఖ%) ఆవిరైపోవడంతో తదుపరి పంట దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడుతుంది.2. పంట దిగుబడి తగ్గుదలపొలంలో పోషకాలు తగ్గిపోవడం వల్ల రాబోయే పంటల వృద్ధి మందగిస్తుంది. ఇది రైతులకు ఆర్థిక నష్టాలు కలిగిస్తుంది.3. పర్యావరణ కాలుష్యంపంట కాడలను కాల్చడం ద్వారా భారీగా కార్బన్ డయాక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్ వంటి హానికర వాయువులు విడుదలై వాయు కాలుష్యం పెరుగుతుంది. ప్రజల్లో శ్వాసకోశ సంబంధిత సమస్యలు పెరుగుతున్నాయి.4. కీటకాలు, వ్యాధులు పెరుగుదలతగలబెట్టినప్పుడు కొన్ని హానికర కీటకాలు మాత్రమే బతికి, తదుపరి పంటకు నష్టం కలిగించే అవకాశం పెరుగుతుంది. లాభదాయక జీవులు పూర్తిగా నశిస్తాయి.5. అగ్ని ప్రమాదాలు గాలి వేగంగా ఉన్నప్పుడు మంట పొలాలు దాటి ఇళ్లకు, విద్యుత్ స్తంభాలకు వ్యాపించి పెద్ద నష్టాలకు కారణం కావచ్చు.రైతులకు సూచనలుపంట అవశేషాలను తగలబెట్టకుండా క్రింది ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించాలి:వరి పుల్లును శ్రెడర్ / హ్యాపీ సీడర్ ద్వారా గ్రైండ్ చేసి నేలలో కలపడం.పంట అవశేషాలను కంపోస్ట్ లేదా వెర్మీ కంపోస్ట్ గా తయారు చేయడం.పశువుల ఆహారంగా వినియోగించడం.బయోగ్యాస్ యూనిట్లకు పంపించడం.నేల ఆరోగ్యం మెరుగుపరచడానికి సూక్ష్మజీవ ఆధారిత ఉత్పత్తులు (%దీఅశీ-ఐ% మొదలైనవి) ఉపయోగించడం.తగు సూచనలు చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ డీ. పుల్లయ్య మరియు మండల వ్యవసాయ అధికారి %వీణ%.తాజుద్దీన్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారి %+%. శివ కుమార్ పాల్గొన్నారు

## శాస్త్రీయ విద్యాసాధనకై విద్యార్థులు పోరాడాలి..పి.డి.ఎస్.యూ

# తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు .




వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 29 నవంబర్ 2025. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం( పి.డి.ఎస్.యు) ఉమ్మడి వరంగల్ జిల్లా 23వ మహాసభ సందర్భంగా నర్సంపేటలోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయం నందు నిర్వహించడం జరిగింది.అనంతరం బిగిపిడికి జెండాను జిల్లా అధ్యక్షుడు గుర్రం అజయ్ జెండాను ఎగరవేయగా ప్రతినిధుల సభలో అమరవీరుల సంతాప తీర్మానాన్ని పి.డి.ఎస్.యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ ప్రవేశపెట్టాడు.ఈ మహాసభకు ముఖ్యవక్త గా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు మాట్లాడుతూ , విద్యార్థి ఉద్యమాల దిక్సూచి పి.డి.ఎస్.యూ విద్యార్థి సంఘం అని కొనియాడారు. ప్రగతిశీల భావజాలం వ్యాప్తి జరగాలంటే పి.డి.ఎస్.యూ లాంటి విప్లవ విద్యార్థి సంఘం చురుకైన పాత్ర పోషించాలని తెలిపారు గత 50 సంవత్సరాలుగా దేశంలోని ప్రజల విద్యార్థుల భవిష్యతే ప్రధాన ధ్యేయంగా వారి అభివృద్ధి కోసం ప్రభుత్వ విద్యా బలోపేతం కావాలని,శాస్త్రీయ విద్యా సాధనకై, అందరికీ సమానమైన విద్యను అందించాలని, అలుపెరుగని పోరాటం నిర్వహించిందని , ఈ క్రమంలో పోలీసు నిర్బంధాలను తప్పుడు కేసులను,మత ఉన్మాదుల దాడులను ఎదిరించి తెలుగు నేలపై సువర్ణ అక్షరాలతో చరిత్రను సృష్టించిందని అన్నారు. ఎన్నో ఉద్యమాలు నిర్వహించి పేద విద్యార్థుల గొంతుగా నిలిచింది ఈ క్రమంలో ప్రభుత్వ నిర్బంధంలో అనేకమంది విద్యార్థి నాయకులు తమ ప్రాణాలను ఈ సమాజం కోసం అర్పించారు వారిలో జార్జిరెడ్డి జంపాల చంద్రశేఖర్, దుస్సా చేరాలు, ప్రసాద్,శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్, చేరాలు, రంగవల్లి,వీరన్న,యానాల మల్లారెడ్డి వీరందరూ శాస్త్రీయ విద్యాసాధనకై, సమాజంలో అందరికీ సమానమైన విద్య,అసమానతలు లేనటువంటి సమ సమాజ స్థాపన కోసం తమ జీవితాలను త్యాగం చేశారు వారి ఆశయ సాధనలో విద్యార్థులు ప్రగతిశీల ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు.అనంతరం జిల్లా నూతన జాతీయ విద్యా విధానం 2020 రద్దు చేయాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని,పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ , స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని,ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించాలని, సంక్షేమ హాస్టళ్లకు గురుకులాలకు సొంత భవనాలు నిర్మించి మౌలిక వసతులు మెరుగుపరచాలని, ప్రైవేటు యూనివర్సిటీలను రద్దు చేయాలని, ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకువచ్చి పకడ్బందీగా అమలు చేయాలని, విద్యా రంగంలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని పలు తీర్మానాలను సభ ఆమోదించింది. ఉద్యమాన్ని సమీక్షించుకొని భవిష్యత్ కార్యాచరణ తీసుకొని విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బలమైన విద్యార్థి ఉద్యమం నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు మాజీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజు, పి డి ఎస్ యు జిల్లా నాయకులు పర్వాన్,ఎడవెల్లి అనిల్,సిద్ధు,సుభాష్ చంద్రబోస్, రాకేష్,సాయి,వినయ్,నవీన్,పవన్, శ్రీధర్ అఖిల్, రాము విక్రమ్, వివిధ మండలాల విద్యార్థి ప్రతినిధులు హాజరయ్యారు.



## కెసిఆర్ ను మళ్ళీ ముఖ్యమంత్రి చేసేవరకు అందరం పనిచేయాలి

కుత్బుల్లాపూర్ నవంబర్ 29 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి గండి మైసమ్మ లోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అధ్యక్షతన శనివారం నిర్వహించిన "దీక్షా దివస్" కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తో పాటుగా ఎమ్మెల్సీ నవీన్ రావు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ లు పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధకులు, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....అడుగడుగున అవమానాలు, వివక్షతకు గురైన ఈ ప్రాంతం ప్రత్యేక రాష్ట్ర సాధన ద్వారా ఆవిర్భవించిన తెలంగాణను పదేళ్ల కాలంలో దేశంలోనే అగ్రపథాన నిలిపిన దార్శనికులు, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. నాడు తెలంగాణ రాష్ట్రం కోసం తమ పదవులను సైతం తృణప్రాయంగా వదిలేసిన గొప్ప నాయకులు కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన తీరును, ఉద్యమ పంథాను నేటి యువతకు తెలియజేయాలన్నారు. రానున్న తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో కేసీఆర్ ను మరోమారు సీఎం చేసే వరకు ప్రతీ నాయకుడు, కార్యకర్త ఒక దీక్షతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ద్వారా అంగన్వాడి స్కూల్ 30 మంది పిల్లలకు వాటర్ బాటిల్స్

## అరటి పండ్లు బిస్కెట్ప్యాకెట్లుపంపిణీ





నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:29 న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ డాక్టర్ శివ లీలా ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా పర్వతగిరి అంగన్వాడి స్కూల్ 30 మంది పిల్లలకు వాటర్ బాటిల్స్ అరటి పండ్లు బిస్కెట్ ప్యాకెట్లు అందించడం జరిగింది ఈ కార్యక్రమానికి బాల మాధవి ప్రతాప్ హర్షిత్ సహకారంతో చేయడం జరిగింది ఈ ప్రోగ్రాం లో పోతలపాటి నాగమణి, అంగన్వాడి ఆయమ్మ యాదమ్మ పాల్గొన్నారు శివ లీల ప్రతి ఒక్కరు సేవా భావంతో నిలవాలని కోరుకున్నారు ఇంత చక్కటి అవకాశాన్ని కల్పించిన బాల హర్షిత్ కి ధన్యవాదములు తెలియజేశారు శివ లీల అందరం బాగుండాలి అందులో మనం ఉండాలి



## అన్నెపర్తి గ్రామ కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ఆమనగంటి స్వాతి.

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:29 నల్లగొండ మండలం అన్నెపర్తి గ్రామ కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ఆమనగంటి స్వాతి.ఈ కార్యక్రమంలో ఏదుళ్ళశ్రీధర్ రెడ్డి, శేఖర్ రెడ్డి అరుణాకర్ రెడ్డి మామిడి సైదులు మానస సైదులు పాల్గొన్నారు

## కోట్లాది ప్రజల భవిష్యత్తు ఆనాటి కెసిఆర్ దీక్ష దివాస్

## స్వరాష్ట్ర గతిని మార్చిన రోజు





ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ శనివారం బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నవంబర్ 29 కెసిఆర్ దీక్ష ప్రారంభించిన రోజు పురస్కరించుకొని నాయకులు కార్యకర్తలతో కలిసి జెండా ఎగురవేసినారు తెలంగాణ వచ్చుడో - కేసిఆర్ సచ్చుడో అనే నినాదనంతో దీక్షకు పూనుకున్న కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసినారు అనంతరం పార్టీ పట్టణ అధ్యక్షులు కంభగోని సుదర్శన్ గౌడ్ సీనియర్ నాయకులు రామిడి కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సబ్బండ వర్గాలను కదిలించిన రోజు తెలంగాణ స్వరాష్ట్ర గతిని మార్చిన రోజు ఒకరి దీక్ష లక్షలాది మంది ఆశలు కోట్లాది ప్రజల భవిష్యత్ నాటి ఆ దీక్ష కేసిఆర్ దీక్ష దక్షతకు సాక్ష్యం అని సంకల్ప బలానికి సాక్ష్యం అదే నాడు తెలంగాణ రాష్ట్ర సాధనకు మూలం నేటి తెలంగాణ విజయానికి పునాది తెలంగాణ దిశా దశను మార్చిన కెసిఆర్ దీక్షా దివస్ అని గుర్తు చేసినారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు లు రెవెల్లి ఓదెలు,సీనియర్ నాయకులు గడ్డం రాజు, జక్కనబోయిన కుమార్,ఆత్మకూరి మహేందర్, నందిపేట సదానందం,వేముల వెంకటేష్,పైతర్ ఓదెలు ,చంద్ర మొగిలి, యువ నాయకులు రామిడి లక్ష్మీకాంత్ ,చంద్ర కిరణ్, కొండ కుమార్ ,పిల్లి సతీష్ , దబ్బేటి సంతోష్, కర్ణాకర్ , రమేశ్ రెడ్డి, బత్తుల నరేష్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ బరిలో వంజరి శ్యామ్.



మెదక్ ఎంపీ రఘు నందన్ రావు ఆశీస్సులతో, శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 29:మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్ర సర్పంచ్ బరిలో భారతీయ జనతా పార్టీ నాయకులు, మెదక్ జిల్లా పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ప్రియ శిష్యుడు,వంజరి శ్యామ్ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా, అవినీతికి తావు లేకుండా, మండల కేంద్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి తన వంతు శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. అలాగే గెలిచిన,ఓడిన మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ కోదండ రామాలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## భీమారం పోలీస్ స్టేషన్ పరిధిలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం



భీమారం మండల ప్రజాగోంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి :పోలీస్ ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు భీమారం పోలీస్ స్టేషన్ పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో ఈరోజు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జైపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ మరియు ఎస్సై లు భీమారం, కోటపల్లి, జైపూర్, చెన్నూర్ మరియు వారి సిబ్బంది మరియు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారి తో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించి, స్థానిక ప్రజలతో మాట్లాడటం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా, సరైన వాహన పత్రాలు లేని 26 ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా, ఒక ఇంటిలో అక్రమంగా విక్రయిస్తున్న 5 లీటర్ల లిక్కర్ను ఐఎంఎఫ్ఎల్ మరియు 10 లీటర్లు గుడుంబా స్వాధీనం చేసుకొని మరియు 500 లీటర్ల బెల్లం పానకం ను ధ్వంసం చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా జైపూర్ ఏసీపీ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలు దృష్టిలో వుంచు కొని గ్రామస్తులకు తగు సూచనలు తెలియజేశారు. అంతేకాకుండా ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని పేర్కొంటూ, గ్రామాలలో కొత్త వ్యక్తులు, నేరస్తులు షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఎవరైనా కొత్త వారు అద్దెకు వస్తే వారికి సంబంధించిన పూర్తి సమాచారం తీసుకోవాలని సూచించారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని, యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆయన సూచించారు. మత్తు పదార్థాలైన గంజాయి సేవించడం వల్ల యువత నిర్వీర్యం అవుతుందని తెలిపారు. ఎవరైనా గుడుంబా తయారు చేసినా లేదా అమ్మినా వారిపై కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు.ఏవైనా సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని ఏసీపీ సూచించారు. ప్రజలు సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసేజ్లు, వాట్సాప్ కాల్స్కు స్పందించవద్దని కోరారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జైపూర్ సీఐ నవీన్, ఎస్ఐ లు సుబ్బారావు, శ్రీధర్, రాజేందర్ మరియు ఎక్సైజ్ ఎస్సై లు శంకర్, మనీషా రాథోడ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం30 నవంబర్2025

# అనాధ వృద్ధుల ఆదరణ కార్యక్రమం



భీమారం మండల ప్రజా గొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి: భీమారం మండల కేంద్రంలోని చుట్టుపక్కల గ్రామాలలో ఎవరు లేని అనాధ వృద్ధులకు జ్యోతి వికాస సంస్థ నుండి ప్రతి సంవత్సరం బట్టలు, దుప్పట్లు, నిత్యవసర వస్తువులు ఇవ్వడంతోపాటు భోజనం పెట్టి వారికి ఖర్చులకు డబ్బులు అందిస్తున్నారు. ఈ సందర్భంగా జ్యోతి వికాస సంస్థ సభ్యులు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి సహకరించి ఆర్థిక సహాయం చేసిన ఉష్కమల్ల చందు, పోడేటి రవి గుడిమల్ల వెంకన్న, గద్దె రాంరెడ్డి, జరుపుల రమేష్, పిట్టల భూమక్క, భీమారం ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు పోగుల మల్లేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి వికాస సభ్యులు సిస్టర్ మంజు, సిస్టర్ ఏమ్మి, ఏ సునీత, డి రాజేశ్వరి,ఎం జ్యోతి, జి వసంత,సి శిరీష లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్కూల్ లెవెల్ డాన్స్ పోటీలు ను, ప్రారంభించిన, డాక్టర్ ఎమ్మెల్యే :



సత్తుపల్లి నవంబర్ 29, ప్రజా గొంతుకు న్యూస్: న్యూస్ :రాంబాబు.స్కూల్ లెవెల్ డాన్స్ కంపిటేషన్ ను ప్రారంభించిన, శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి. సత్తుపల్లి పట్టణం.సత్తుపల్లి కళభారతి లో " స్టెప్ అప్ డాన్స్ అకాడమీ " డాన్స్ మాస్టర్ కిన్నెర మణి. ఆధ్వర్యంలో స్కూల్ లెవెల్ డాన్స్ పోటీలు ను ప్రారంభించి, కళాకారులను, చిన్నారుల ను ఆశీర్వదించిన, ఎమ్మెల్యే రాగమయి దయానంద్. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అద్వకేట్ సింగపూర్ అద్వకేట్, సింగపోగు సుబ్బారావు, ఖాదర్ అన్న, తదితరులు స్కూలు పిల్లలు పెద్దలు టీచర్స్ మహిళలు, డాన్స్ పోటీల కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# దొరికిన సెల్ ఫోన్ దొంగ



ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్) శ్రీ స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి దేవాలయం కొయ్యలగూడెం,ఆలయ ప్రాంగణంలో మాలధారణ భక్తులు నిద్రిస్తున్న సమయం లో సుమారుగా 12 నుండి 1 గంట మధ్యలో ఒక దొంగ నిద్రిస్తున్నటువంటి మాలధారణ భక్తుల సెల్ ఫోన్లు దొంగతనం చేశాడు. కొద్ది సేపటి తర్వాత స్వాములు సరైనా భద్రత దేవాలయం లో లేక దొంగతనం జరిగిందని గ్రహించి చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ను సంప్రదించగా వారు మొబైల్, ఐఎంఈఐ ట్రేస్ చేసి పట్టుకున్నారని, స్వాముల మొబైల్స్ నీ రవ్వ సంతోష్ కుమార్ గురుస్వామి కి అందచేశారు ఈ పూర్తి బాధ్యతను బైరు కిషోర్,గట్టు మణి సుందర్ తీసుకొని మొత్తం రాత్రి పోలీస్ అధికారులతో కలిసి దొంగను పట్టుకున్నారని పిల్లలమర్రి సాయి స్వామి తెలిపారు.పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజెశారు. స్వాములందరూ రాత్రి వేళలో జాగ్రత్తగా ఉండాలని స్వాములకు సూచించారు.



# సైబర్ నేరాల పట్ల అవగాహన

తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిఎస్పి ఆధ్వర్యంలో.కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిఎస్పి ఆధ్వర్యంలో సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు నిర్వహించినారు.అదేవిధంగా బ్యాంకు స్కీముల గురించి,బ్యాంక్ అకౌంట్ ద్వారా,వాట్సాప్ గ్రూప్ ద్వారా ఎస్ బిఐ,టీజీబీ రిజిస్ట్రేషన్ ఏపీకె లింకులు వస్తే ఎట్టి పరిస్థితిలో ఓపెన్ చేయవద్దని కస్టమర్స్ అందరికీ తెలియజేయడం జరుగుతుంది.ఎవరైనా ఫోన్ చేసి బ్యాంక్ డీటెయిల్స్ అడిగినప్పుడు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి డయల్ చేయగలరని సూచనలు.బ్యాంకు ద్వారా ఇన్సూరెన్స్ సౌకర్యాలు జనరల్ ఇన్సూరెన్స్ చేసుకోవడం ద్వారా రెండు లక్షల ప్రమాద బీమా, రెండు లక్షల యాక్సిడెంటు భీమాతో పాటు పెన్షన్ రావడం జరుగుతుందని తెలిపారు. బ్యాంకుల ద్వారా ఎవరైనా ఫోన్ చేస్తే ముందస్తుగా బ్యాంకు మేనేజర్ ను సంప్రదించగలరని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ కోటేశ్వర్,ఫీల్డ్ ఆఫీసర్ విష్ణుమూర్తి, సి ఎస్పి నిర్వాహకులు మోత్కూర్ వెంకటేష్,బ్యాంకుకు వచ్చిన శివ నీల,పద్మమ్మ,శంకర్,ఆంజనేయులు,శ్రీనివాస్,రాఘవేందర్ చారి, మొదలగు వాళ్లకు కస్టమర్లకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించడం జరిగింది.

# ప్రజల ఆశీస్సులతో పోటీ చేస్తున్న ఆశీర్వదించండి



గ్రామానికి సేవ చేస్తా ప్రజా గొంతుక న్యూస్:(చౌటుప్పల్) చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామానికి చెందిన ఓరుగంటి శిరీష ధనరాజ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో దేవలమ్మనాగవరం గ్రామ ప్రజల ఆశీస్సులతో సర్పంచ్ గా ఎన్నికల్లో పోటీ చేస్తున్నాని గ్రామ ప్రజల అందరి ఆశీస్సులు ఉండాలని కోరారు, ఈ సందర్భంగా శిరీష ధనరాజ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం గ్రామ పంచాయతీ అభివృద్ధి దిశగా ప్రణాళిక చేసి, పక్షపాతం లేకుండా పారదర్శక పాలన ప్రజలకు ప్రతి క్షణం అందుబాటులో ఉంటానని తెలియజేశారు.మాజీ సర్పంచ్ సురుగు సత్తయ్య మనుమరాలిగా,గ్రామ ఆడ బిడ్డగా విద్యావంతురాలైన నాకు ఒక అవకాశం కల్పించాలని గ్రామ ప్రజలను వేడుకున్నారు.గ్రామంలో ప్రతి ఒక్కరితో చిన్నా పెద్దా అనేతేడా లేకుండా అందరికి పరిచయస్తురాలినని తెలిపారు.గ్రామ ప్రజలు పెద్ద మనసుతో నన్ను ఆశీర్వాదించి సర్పంచ్ గా గెలిపించాలని శిరీష ధనరాజ్ కోరారు.




## ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు భంగం కల్పిస్తే

# కఠిన చర్యలు తప్పవు మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపీఎస్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా శనివారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పులిమడుగు గ్రామంలో పోలింగ్ బూతులను మంచిర్యాల డిసిపి భాస్కర్ సందర్శించి పలు సూచనలు చేసినారు రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్నందున ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలీస్ డిపార్ట్మెంట్ తరపున ఏర్పాటు చేయబోతున్నటువంటి బందోబస్తు గ్రామంలో గల పోలింగ్ బూత్ కు విద్యుత్ సరఫరా ప్రహరి గోడ ఇరువైపులా ఉన్నటువంటి ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించినారు, యువకులతో మాట్లాడి అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలనీ, ఎన్నికల సమయంలో ప్రజలు యువకులు ఎలాంటి గొడవలకు పాల్పడరాదని ఎన్నికల సమయంలో నమోదైన కేసుల విషయంలో ప్రభుత్వం చాలా తీవ్రమైన చర్యలు తీసుకుంటుందని గ్రామ ప్రజలకు తెలిపారు ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు భంగం కలగకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ మందమరి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డికీ ఆదేశాలు ఇచ్చినారు ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# సిపిఐ శ్రేణులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపు

సమిష్టి కృషితో సర్పంచి స్థానాలు కైవసం చేసుకుందాంప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 29/ కొత్తగూడెం: నియోజకవర్గంలో రెండో, మూడో దఫా జరగనున్న సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలలో సమిష్టి కృషితో సర్పంచి స్థానాలను కైవసం చేసుకోవడానికి సిపిఐ శ్రేణులు సమాయత్తం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు.శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, కొత్తగూడెం టౌన్ల ముఖ్య కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని పార్టీ శ్రేణులకు దిశా, నిర్ధేశం చేశారు.ముఖ్య ఆదేశాలు: సిట్టింగ్ స్థానాలను పదిలం చేసుకోవడంతోపాటు మరిన్ని స్థానాలు గెలుచుకోవడానికి కృషి చేయాలి. పార్టీ బలోపేతానికి, విజయానికి ప్రతీ కార్యకర్త ప్రజాక్షేత్రానికి పరిమితంకావాలి. ప్రతీ స్థానం నుంచి పార్టీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయాలి. నామినేషన్ దాఖలు చేసిన వెంటనే ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టాలి.నియోజకవర్గంలో మనం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, అందించిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి.ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ, ఎన్నికల సందర్భంగా ఇతర పార్టీలతో సర్దుబాట్లు, పొత్తులపై చర్చలు తుదిదశకు చేరుకున్నాయని తెలిపారు. బలమున్న ప్రతీచోటా పోటీచేసేందుకు సిద్ధం కావాలని ఆయన సూచించారు.సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, జి వీరాస్వామి, భూక్యా దస్రు తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే ను కలిసిన ప్రవీణ్ యాదవ్

జూబ్లీ హిల్స్ నవంబర్ 29 ( ప్రజా గొంతుక ) తెలంగాణ రాష్ట్ర గ్రేటర్ హైదరాబాద్ లో ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో ఎమ్మెల్యే గా ఘనవిజయం సాధించిన నవీన్ యాదవ్ ను శనివారం ఎమ్మెల్యే కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ఫోటో ఫ్రేమ్ జ్ఞాపికను అందించిన ఏఐసీసీ ఓబీసీ సోషల్ మీడియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బుల్లెట్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం తెలంగాణ భవన్‌లో దీక్షా దివస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్

# రాష్ట్రనాయకులుమాజీఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు పాల్గొన్నారు.

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.తెలంగాణ అమర వీరుల స్థూపానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఖమ్మం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమం, కేసీఆర్ దీక్ష, 2009 నుంచి 2023 వరకు జరిగిన ఉద్యమం, స్వరాష్ట్ర సాధన, గెలుపు, పదేళ్ల సంక్షేమంపై చిత్ర ప్రదర్శన, ఫోటో ఎగ్జిబిషన్ ను సందర్శించారు.




# టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలను జయప్రదం చేయండి.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలు తేది. 30.11.2025 ఆదివారం ఉదయం 10 గంటల నుండి తిప్పర్తి మండల కేంద్రంలో అమరజీవి కామ్రేడ్ గంట నర్సిరెడ్డి ప్రాంగణం(కె ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్) లో జరుగుతాయని ఈ సమావేశాల ప్రారంభ సభకు ఉపాధ్యాయులు, విద్యా అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని టీఎస్ యుటిఎఫ్(%ఖూఖుఖీ%) తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మర్రిగూడ మండల ప్రధాన కార్యదర్శి పున్న కృష్ణయ్య పిలుపునిచ్చారు.నల్లగొండ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలు విజయవంతం కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక ఆదర్శ పాఠశాల మర్రిగూడ నందు ఆదర్శ ప్రిన్సిపాల్ ఉయ్యాల వెంకటేశం గారిచే కలిసి ప్రదాన కార్యదర్శి పున్న ఈ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలు ఉదయం 10 గంటలకు ఉపాధ్యాయుల మహాప్రదర్శనతో ప్రారంభమవుతుందన్నారు. ఈ సమావేశాలకు మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి , రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.జంగయ్య ముఖ్య అతిథులుగా హాజరవుతారు.విద్యారంగా పరిణామాలు, ఉపాధ్యాయుల సమస్యలు-పరిష్కార మార్గాలు లక్ష్యంగా సమావేశాలు కొనసాగుతాయన్నారు. కావున ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు వెంకటయ్య, శ్రీనివాస్,ధోరతి , మాధురి , అనురాధ, కోమలి, , తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# నిమ్మల అచ్చయ్య గౌడ్ గురుస్వామి 18వ శబరియాత్ర మహా పడి పూజ

ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్) శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం చౌటుప్పల్ లో శనివారం రోజు నిమ్మల అచ్చయ్యగౌడ్18వ శబరి యాత్ర పూరస్కరించుకోని మహాపడి పూజ దేవాలయ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి పర్యవేక్షణలోబొబ్బిళ్ళ మురళి గురుస్వామి కరకమలంచే నిర్వహించడం జరిగింది.హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి పంచామృత అభిషేకంలు నిర్వహించి మహా పడిపూజానిర్వహించినారు.పూజలో పాల్గొన్న భక్తులను ఉద్దేశించి మురళి గురుస్వామి మాట్లాడుతూ నిమ్మల అచ్చయ్యగౌడ్ గురుస్వామి 18వ శబరిమల యాత్ర చేస్తున్నాడు.ఎన్నో కష్టలు అయిన భరించి అయ్యప్ప మాల ధరించి.తన జన్మను సార్ధకం చేసుకున్నాడు. అయ్యప్ప నామస్మరణ విడిచి పెట్టలేదు అయ్యప్ప మాల మంచి అనుభూతినిచ్చే మాల మంచి మార్గంలో నడిపించే గొప్ప శక్తి అయ్యప్ప మాలలో ఉన్నది అయ్యప్ప మాలవేసిన భక్తులు ఉదయం సాయంత్రం చన్నీటి స్నానం ఆచరించి ఏక భూక్తం చేస్తూ నియమనిష్టల తో ఉంటు మండలదినములు దీక్షలు చేసి కేరళలో వెలిసినకలియుగ ప్రత్యక్ష దైవం దర్శనం కోసం శబరిమలకు వెళ్లి అయ్యప్ప స్వామి దర్శనం చేసుకోవడం మనం పూర్వ జన్మలో చేసుకున్న పుణ్యం అన్నారు తదానంతరం అన్న ప్రసాద వితరణ శ్రీమతి నిమ్మల ముత్యాలు, నిమ్మల వరంకటేష్ గౌడ్-పూజిత, నిమ్మల శివకుమార్ గౌడ్-లాస్య దంపతులు నిమ్మల సాయికుమార్ గౌడ్ కార్తీక్ గౌడ్ విరాజ్ గౌడ్ చేసినారు.ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామిగురుస్వామి,గురుస్వాములు, కంచరకుంట్ల వెంకటరెడ్డి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, ఉప్పు ఆంజినేయులు,గోశిక రాజేందర్ సుక్క సుదర్శన్, మలిగె శ్రీను, ఉస్కాగుల నాగరాజు, బొడిగె బాలకృష్ణ, తిరందాస్ జగన్నాథం,కుంటల శశికాంత్, పాశం కృష్ణ,అల్లి కృష్ణ,దేప అనిల్, గుండెబోయిన అంజయ్య,పల్సం రాజేష్, బొడ్డు రాజరందర్ రెడ్డి, బద్దం మధుసూదన్ రెడ్డి, బోరేం శ్రవణ్ కుమార్ రెడ్డి, కేతరాజు మహేష్ ,కొండమడుగు శ్రావణ్,ఇమ్మడి ఈశ్వర్,బాలాగోని రాము, లక్ష్మణ్,మంద విజయ్ రెడ్డి, %ూా=జ% తెజేశ్వర్,ఉప్పు దుర్గసాయి,చెరుకుపల్లి కౌశిక్ రెడ్డి, జోగేరందర్,ముమ్మడి నవీన్, తన్మకొండ శ్రీను, జాజుల శివ, పాలకుర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు

# చెక్ డ్యాం పేల్చివేసిన వారినెవ్వరినీ వదిలిపెట్టం.





ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి/ రిపోర్టర్ నూక రాందాసు ప్రకృతి వనరులపై కాంగ్రెస్ ప్రభుత్వం విధ్వంసరచన.ఇసుకమాఫియాకు అండగా ప్రజాప్రతినిధులు.-గుంపుల చెక్ డ్యాంపై న్యాయవిచారణ చేపట్టాలి.-ఎండుతున్న పంటలు..రైతులకు భరోసానిచ్చేదెవరని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు సురేష్ రెడ్డి అన్నారు .ప్రకృతి వనరులను దోచుకోవడంలో గత బిఆర్ఎస్ పార్టీ అవలంభించిన విధ్వంస రచనను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగిస్తోందని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మానేరు పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు అంబటి కరుణాకర్ రెడ్డితో కలిసి మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాములో మానేరువాగులో జరుగుతున్న అక్రమ ఇసుకదందాకు వ్యతిరేకంగా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ న్యాయస్థానంలో పోరాటం చేశామని, తమవాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం సంబంధిత అధికారులకు రూ.50కోట్ల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించిందని తెలిపారు. ప్రస్తుతం కేసు సుప్రీంకోర్టులో పెండింగులో ఉందన్నవారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఇసుకదోపిడి మరింత పెరిగిందని విమర్శించారు. ప్రస్తుత పెద్దపల్లి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే ఇద్దరూ తోడుదొంగలని, మానేరు పేరుచెప్పి రూ.కోట్లు కొల్లగొట్టారని ఆరోపించారు.ఎవ్వరినీ వదిలిపెట్టం..గుంపుల వద్ద చెక్ డ్యాం పేల్చివేసిన వారినెవ్వరినీ వదిలిపెట్టబోమని, న్యాయస్థానంలో దోషులుగా నిలబెడతామని హెచ్చరించారు. చెక్ డ్యాం పేల్చివేతపై న్యాయవిచారణ జరిపించడానికి ఎమ్మెల్యే విజయరమణారావు ఎందుకు వెనకాడుతున్నారని ప్రశ్నించారు. జిలెటిన్ స్టిక్స్ వినియోగించి పేల్చారని ఇరిగేషన్ అధికారులు లేదు నాణ్యతాలోపమని ప్రస్తుత ఎమ్మెల్యే, లేదు లేదు కాంగ్రెస్ నేతలే కూల్చారని బిఆర్ఎస్ నేతలు ఒకరిపై ఒకరు ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. చెక్ డ్యామును పేల్చినట్టు ఆధారాలు ఉన్నప్పటికీ చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు ఎందుకు తాత్సారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల కంట కనీరు తూడిచేదెవరు..చెక్ డ్యాము పేల్చివేయడం వల్ల వాగులో చుక్కనీరు లేకుండా పోయిందని, పంటలకు కావాల్సిన నీరులేక రైతులు కన్నీరుమున్నీరవుతున్నారన్న వారు రైతులకు నీరెక్కడినుండి తెస్తారని నిలదీశారు. రైతుల కంట కన్నీరు తూడిచేదెవరన్నారు. రూ.వందలకోట్లు పెట్టి నిర్మిస్తున్న చెక్ డ్యాములపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం పట్ల తీవ్ర అసహనం తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి చెక్ డ్యామును పేల్చిన వారిని గుర్తించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సురేష్ రెడ్డి స్పష్టం చేశారు.

# తల్లాడ మండలం ఎంపిడివో ఆఫీస్ సూపర్డెంట్కి ఫోటో మరియు వీడియోగ్రాఫర్స్ వినతిపత్రం



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండలంలో పంచాయతీ ఎలక్షన్స్ సందర్భంగా తల్లాడ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఫోటోగ్రాఫర్ అధ్యక్షుడు గుమ్మా రామకృష్ణ అధ్యక్షతన సూపర్డెంట్ గారికి పంచాయతీ ఎలక్షన్ లో వీడియోగ్రఫీ వర్క్ నిమిత్తం ప్రభుత్వం నుంచి ఏదైనా అవకాశం ఉంటే తల్లాడ మండలంలో ఉన్నటువంటి ఫోటోగ్రాఫర్లకు వర్క్ ని షేర్ చేయాలని వారు వినతిపత్రాన్ని తల్లాడ మండల ఎండిఓ ఆఫీస్ సూపర్డెంట్ కి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు ఈ కార్యక్రమంలో తల్లాడ మండల ఫోటోగ్రాఫర్ల ప్రెసిడెంట్ గుమ్మా రామకృష్ణ,, గురిజాల నారాయణరావు , ఎస్ కే ఆసిఫ్, చిట్టెం రామారావు, కిషోర్ ఫోటో అండి వీడియో గ్రాఫర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఎస్సీ ఎస్టీ హక్కులను కాపాడమేకమిషన్ భాధ్యత

మేడ్చల్ జిల్లా నవంబర్ 29 ( ప్రజా గొంతుక ) రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడడమే కాకుండా వారికి న్యాయం జరిగే వరకూ పోరాడుతామని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.కూకట్పల్లి మండలంలోని మూసాపేట్ దాయరగూడలో సర్వేనెంబర్ 155 లో గల కబ్జా అయిన దళితుల స్థలాన్ని చైర్మన్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దళితులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని అన్ని విధాల సహకరిస్తామని తెలియజేసారు. కోర్టు కేసులో ఉన్న భూ వివాద స్థలాన్ని హైడ్రా అధికారులు దౌర్జన్యంగా కబ్జా చేసి ఫెన్సింగ్ వేశారని ఎస్సీ, ఎస్టీ బాధితులు కమిషన్ చైర్మన్ కు విన్నవించుకున్నారు.ఈ విషయంపై చైర్మన్ స్పందిస్తూ.... 50/60 సంవత్సరాల నుండి ఉంటున్న వారి పూర్వీకుల స్థలాన్ని కోర్టులో కేసు నడుస్తున్నప్పటికీ హైడ్రా అధికారులు దౌర్జన్యంగా స్థలాన్ని కబ్జా చేయడం అన్యాయం అన్నారు. దళితులకు అన్యాయం చేసే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హైడ్రా హెచ్ఎండిఏ అధికారులకు నోటీసులు పంపుతామన్నారు. వైలెన్స్ అఫ్ ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేస్తామని అన్నారు. బాధితులకు ఎలాంటి నోటీసులు, నష్ట పరిహారం ఇవ్వకుండా స్థలాలను కబ్జా చేసి ఫెన్సింగ్ వేసినందుకు సంబంధిత అధికారులకు నోటీసులు పంపుతామన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని వారి భూమిని వారికి ఇప్పిస్తామని చైర్మన్ భరోసా ఇచ్చారు.ఈ పర్యటనలో మల్కాజ్గిరి ఆర్డీవో శ్యాంప్రకాష్, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి పద్మజ, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# కోల్ ఇండియా స్థాయి కబడ్డీ పోటీలు

ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 29 /కొత్తగూడెం : సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలో జరుగుతున్న కోల్ ఇండియా స్థాయి కబడ్డీ పోటీలు లీగ్ కమ్ నాకౌట్ రెండవ రోజు 2025 నవంబర్ 29 శనివారం ఉత్సాహంగా కొనసాగాయి. రుద్రంపూర్లోని ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో అత్యాధునిక సింథటిక్ కోర్టులపై, లైవ్ టెలికాస్ట్ స్క్రీన్ బోర్డులతో మ్యాచ్లు నిర్వహించారు.కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు మరియు జీఎం (పర్సనల్) వెల్ఫేర్ %ఇ% సీఎస్ఆర్ జి.వి కిరణ్ కుమార్ ఈరోజు జరిగిన మ్యాచ్లను తిలకించారు.ఈ సందర్భంగా జీఎం ఎం. షాలేం రాజు మాట్లాడుతూ, కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ టోర్నమెంట్ను కొత్తగూడెం ఏరియాలో నిర్వహించడానికి అవకాశం కల్పించిన సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రీడాకారులు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ క్రీడాస్ఫూర్తితో పాల్గొనాలని సూచించారు. 30.11.2025 కీలక మ్యాచ్లు జరగనున్నాయి.మొదటి సెమీఫైనల్: డబ్ల్యూ సి ఎల్ వర్సెస్ ఎస్సీఎల్ రెండవ సెమీఫైనల్: ఎస్ ఈ సి ఎల్ మరియు ఎస్ సి సి ఎల్ మధ్య పోటీ ఉంటుందని ఈ సెమీఫైనల్లో గెలుపొందిన జట్లకు మధ్యాహ్నం ఫైనల్ మ్యాచ్ నిర్వహించబడుతుంది. అనంతరం విజేతలకు సంస్థ ఉన్నతాధికారుల చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, అధికారులు, యూనియన్ ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని జీఎం పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జీఎం(పర్సనల్) వెల్ఫేర్ %ఇ% సీఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, ఎస్ఓ టు జీఎం జి.వి.కోటి రెడ్డి, డిజిఎం (పర్సనల్) లు జీ.వి. మోహన్ రావు, కేసా నారాయణ రావు, కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం(ఏఐటియుసి) బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జున రావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఎ.ఉపేంద్ర బాబు, అధికారులు, యూనియన్ నాయకులు, స్పోర్ట్స్ మేనేజర్ కే.సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నీలగిరి ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మహా మండల పూజ

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:29 స్థానిక ఎస్ ఎల్ బీసీ లోని నీలగిరి ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం ధ్వజారోహణ మహా మండల పూజ కన్నుల పండుగ జరిగింది. వందలాది మంది స్వాములు పాల్గొని అయ్యప్ప పూజలు నిర్వహించారు అనంతరం స్వాములకు భక్తులకు అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బీరవెల్లి గోపాల్ రెడ్డి, అర్చకులు పెన్నా సుబ్రహ్మణ్య శాస్త్రి, మాజీ కౌన్సిలర్ చిన్నాల అలివేలు జానయ్య, కందికొండ శ్రీనివాస్, ఆమనగంటి బిక్షా రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీహరి, మాలే సతీష్ రెడ్డి,కంజర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర సాదనకు భీజం పడిన రోజు దీక్ష దివస్



ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ దీక్ష దివస్ కార్యక్రమం లో మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ దీక్ష దివస్ అంటేనే చరిత్ర 29 నవంబర్ 2009 మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన దీక్ష దివస్ తోనే చరిత్ర మలుపు తిప్పిన రోజు తెలంగాణ రాష్ట్రం కోసం మన ఉద్యమ నేత చావో రేవో అంటూ సమర శంకరం పూరించిన రోజు. ఈ సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.29 నవంబర్ 2009 తెలంగాణ రాష్ట్ర సాధనకు ముఖ్య బీజం పడిన రోజు ఒక్కటిక్కపలుచనివాడి దీక్ష యావత్ తెలంగాణను ఏకం చేసింది.ఢిల్లీ కోటలను బద్దలే కొట్టింది.ఆంధ్రా నాయకుల కుట్రలను కుదిపేసిందిదేశమే తెలంగాణ దిక్కు చూసేలా చేసింది.చివరికి తెలంగాణను తెచ్చిపెట్టింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి గదరా కిషోర్ బూడిద బిక్షమయ్య గౌడ్,గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు,మాజీజెడ్పీటీసీలు,మాజీఎంపీపీలు,మాజీ సర్పంచులు మాజీ మున్సిపల్ చైర్మన్లు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్, గ్రామ శాఖ అధ్యక్షులు,సింగిల్ విండో చైర్మన్ లు, పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల సమస్యలపై ఎంపీ రఘువీర్ రెడ్డి కి వినతి...



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:29తెలంగాణలో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ డీలర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వెంటనే పరిష్కరించాలని నలగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డికి జిల్లా రేషన్ డీలర్ సంఘం ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందజేశారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా17200 మందికి పైగా రేషన్ డీలర్లు పనిచేస్తున్నారని ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను రేషన్ కార్డు దారులకు పంపిణీ చేస్తూ ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్నామని, గోదాముల నుండి రేషన్ షాపులకు వచ్చే సరుకులు సరైన తూ కాలు లేకుండా ఇవ్వడం వల్ల రేషన్ డీలర్లు ఆర్థికంగా నష్టపోతున్నారని ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ ప్రకారం వచ్చే సరుకులకు హమాలీ ప్రభుత్వమే భరించాలని ఇప్పటికీ రేషన్ డీలరే భరిస్తున్నాడని, కాంగ్రెస్ మేనిఫెస్టో లో ప్రభుత్వంలో రేషన్ డీలర్లకు 5000 గౌరవ వేతనం ప్రతి కింటకు 3 వందల చొప్పున కమిషన్ ఇస్తామని ఇప్పటివరకు నెరవేర్చలేదని వాటిని వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర కోశాధికారి, జిల్లా అధ్యక్షుడు పారేపల్లి నాగరాజు, కార్యదర్శి వైద్యుల సత్యనారాయణ, రాజా రమేష్, బొల్లా వేణుగోపాలరావు, సముద్రాల యాదయ్య పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం30 నవంబర్2025

# వివాహం వేడుకలో హెచ్.ఏ.డబ్ల్యూ యూనియన్ నాయకులు



బాలానగర్ నవంబర్ 29 ( ప్రజా గొంతుక ) బాలానగర్ హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ చీఫ్ అఫ్ ప్రాజెక్ట్స్ మురళీకృష్ణ కూతురు వివాహం కొంపల్లి లో ని హైన్దవా నిమంత్రన్ కన్వెన్షన్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనిన్ కూటమి అధ్యక్షులు, కన్వీనర్ కె. వేంకటాద్రి, గౌరవ అధ్యక్షులు విజయ్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్స్ కర్క నాగరాజు, గణేష్, కోశాధికారి జి.వి.ప్రవీణ్, జాయింట్ సెక్రటరీ వడ్డే నాగార్జున తదితరులు పాల్గొని నూతన వధువు వరుడికి శుభాకాంక్షలు తెలియజేసారు.

# విద్యార్థులకుఉన్నతజీవితప్రమాణాలు నేర్పేవారు ఉపాధ్యాయులు



లిగురువా రావు మండల విద్యాధికారిప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్)చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారం గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాల లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి అనురాధ ఉద్యోగ విరమణ మహోత్సవం ఘనంగా జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల మండల విద్యాధికారి గురువా రావు విచ్చేసి దేశిని భాస్కర్ రెడ్డి ని ఘనంగాసన్మానించారు అనంతరం గురువా రావు మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నత జీవిత ప్రమాణాలు నేర్పేవారు గురువులని అలాగే సమాజం బాగుండాలంటే గురువుల పాత్ర ఎంతో ప్రాముఖ్యం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి నరసింహారెడ్డి మాజీ ఎంఈఓ లు రాములు నరసింహారెడ్డి పి ఆర్ టి యు మండల అధ్యక్షులు కోమటిరెడ్డి మాధవరెడ్డి కార్యదర్శి విజయమ్మ నరసయ్య రాజిరెడ్డి నిరంజన్ రెడ్డి మేడి యాదయ్య ఉమా భాస్కర్ విశ్వరూప్ రెడ్డి కమలాకర్ రెడ్డి లక్కారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమా దేశిడి భాస్కర్ రెడ్డి అనురాధ మరియు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనసమాజం

## పౌర హక్కుల పై అవగాహన కలిగి ఉండాలి.

# "మద్దూరు ఎస్.ఐ షేక్ మహబూబ్"



(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్29::మద్దూరు(దూల్మిట్ట):: రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మద్దూరు ఎస్.ఐ షేక్ మహబూబ్ అన్నారు. సిద్దిపేట జిల్లా, దూల్మిట్ట మండలం, వీర బైరాన్ పల్లి గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై షేక్ మహబూబ్ మరియు రెవెన్యూ అధికారులు ప్రజలకు పౌర హక్కుల పై అవగాహన కల్పించారు. భాగంగా ఎస్ఐ మాట్లాడుతూ పౌర హక్కులకు భంగం కలిగించడం చట్టరీత్యా నేరమని, మరియు సామాజిక వివక్ష, ఆర్థిక దోపిడీ, భౌతిక దాడులను నిరోధించడమే అట్రాసిటీ చట్టం ముఖ్య ఉద్దేశమని చట్టం పై అవగాహన కల్పించారు. మండల పరిధిలో ప్రతి ఒక్కరు ఇతరుల హక్కులను ఎటువంటి భంగం కలిగించకుండా ఎవరికి వారు రోజు వారు పనులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ తహసిల్దార్ ఎండి ఫహీముద్దీన్, ఎంఈఓ మీనాంజనేయులు, ఎస్సీ హాస్టల్ వార్డెన్, గ్రామ పాలన అధికారి వెంకటేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, మరియు బైరాన్ పల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.



# ముగిసిననామినేషన్లపర్వం

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:29చౌడంపల్లి గ్రామ సిపిఎం బలపరిచిన కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా దామర సుధా నవీన్, నామినేషన్ దాఖలు చేశారు

# తండు శ్రీనివాస్ యాదవ్ కు

## కార్పొరేషన్ చైర్మన్ పదవిని కేటాయించాలి



పిసిసి ఓబీసీ విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ బెంజారపు రమేష్ గౌడ్ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట ప్రతినిధి:టీపీసీసీ రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షులు గా ప్రస్తుతం కొనసాగుతూ,కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం ఉండి పార్టీ బలోపేతానికి అహర్నిశలు పాటుపడుతున్న తండు శ్రీనివాస్ యాదవ్ కు కార్పొరేషన్ చైర్మన్ పదవిని కేటాయించాలని తెలంగాణ పిసిసి ఓబిసి విభాగం కోఆర్డినేటర్ బెంజారపు రమేష్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. గత 30ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోస అనేక సేవలందిస్తూ,ఉమ్మడి నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా, డీసీసీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులుగా, డీసీసీ జిల్లా ఇంచార్జ్ అధ్యక్షులుగా, మున్సిపాలిటీ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్, సింగిల్ విండో చైర్మన్, జిల్లా డైరెక్టర్గా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్గా విధులు నిర్వర్తించారని తెలిపారు. బిసి సమాజం నుంచి శాసనసభ్యులుగా తుంగతుర్తి నుంచి ప్రయత్నం చేసినా అవకాశం రాలేదని అన్నారు. డిలీమిటేషన్ అనంతరం సూర్యాపేట నియోజకవర్గం నుంచి నాలుగు పర్యాయాలు ప్రయత్నించిన అవకాశం రాలేదని చెప్పారు. సూర్యాపేట జిల్లాలో ఒక్క బీసీ శాసనసభ్యులు కూడా లేకపోవడం బాధాకరమన్నారు. సమాజంలో సింహభాగం ఉన్న కార్పొరేషన్ చైర్మన్ పదవిని అయినా బీసీ వర్గానికి ఇవ్వలేదని వాపోయారు.సూర్యాపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఒకే వర్గానికే గుత్తాధిపత్యమైపోయింది అన్న అభిప్రాయం ప్రజల్లో పెరుగుతోందన్నారు. బిసి సమాజానికి నమ్మకంగా నిలబడ్డ తండు శ్రీనివాస్ యాదవ్ కి నామినేటెడ్ పదవి ఇవ్వాలని కోరారు.

## గ్రామ పార్టీ నాయకులు నిర్ణయం మేరకే అభ్యర్థుల

# ఎంపిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



సర్కార్ న్యూస్ నర్సంపేట నర్సంపేట,ఖానాపురం మండలాలలో ఏర్పాటుచేసిన మండల స్థాయి సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల అభ్యర్థుల ఎంపికను గ్రామ పెద్దలు,స్థానిక నాయకులు కలిసి చర్చించి ఖరారు చేయాలి.ఎక్కువ మంది పోటీదారులు ఉన్నా,అందరినీ కూర్చోబెట్టి గ్రామాభివృద్ధి సామర్థ్యం,ప్రజల ఆశీస్సులు,రిజర్వేషన్లను పరిగణలోకి తీసుకుని ఉత్తమ అభ్యర్థిని సర్పంచ్గా ఖరారు చేయండి.పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న సీఎం అదే విధంగా డిసెంబర్ 5న నర్సంపేటకు సీఎం రేవంత్ రెడ్డి విచ్చేయనున్నారని,సీఎం పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.నర్సంపేట నుండి వరంగల్ వరకు 4 లైన్ల రహదారికి మరియు మెడికల్ కాలేజీ బిల్డింగ్,ఇంటిగ్రేటెడ్ స్కూల్ బిల్డింగ్ నిర్మాణం శంకుస్థాపన, దుగ్గొండి మండలం తొగ్గరాయి %=ఒదీ% రోడ్డు నుండి పొనకల్ వరకు డబల్ రోడ్డు నిర్మాణం కోసం కూడా శంకుస్థాపన చేయనున్నారని వీటితో పాటు పాఖాల చెరువు ఆయకట్టు మరమ్మత్తులు మరియు కాలువల నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేస్తారని అన్నారు.గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయం కొరకు మండలాల వారీగా ఇంచార్జీలను కూడా నియమించామని,అందరూ సమిష్టిగా ఉండి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



# యువ నాయకులకు భారతీయ

## జనతా పార్టీ పెద్దపీట -రాణా ప్రతాప్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ,నల్లబెల్లి మండలం, బొల్లోనిపల్లి గ్రామానికి చెందిన భూమా నరేష్ బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డిమాట్లాడుతూ నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని గ్రహించి బిజెపి పార్టీలో చేరుతున్నారన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో స్థానిక ఎన్నికల్లో యువకులకు ఎక్కువ ప్రాధ్యానత కల్పిస్తూ,వారిని ప్రజా ప్రతినిధులను చేస్తానని అన్నారు..స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామ అభివృద్ధి సాధ్యమైతుందన్నారు.స్థానిక ఎన్నికల్లో నిలబడుతున్న అభ్యర్థుల గెలుపుకై సైనికుల్లా ప్రతి కార్యకర్త పని చెయ్యాలని అన్నారు%ౌ.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,జిల్లా నాయకులు పెరుమాండ్ల కోటి,సీనియర్ నాయకులు కొండ్లె రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించాలి



కుల్కచర్ల ఎస్.ఐ రమేష్ కుమార్.కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 సందర్భంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్-కమ్-మ్యాజిస్ట్రేట్ మరియు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు,గ్రామ పంచాయతీ ఎన్నికలు-2025ను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా,శాంతియుతంగా నిర్వహించేందుకు కుల్కచర్ల, చౌడాపూర్ రెండు మండలాల తహసీల్దార్లు మనోహర్ చక్రవర్తి,మరియు వెంకటేశ్వర్లు సెక్షన్ 164,సెక్షన్ 144 ప్రకారం 25-11-2025 నుండి 17-12-2025 పోలింగ్ రోజు వరకు నిషేధాజ్ఞలు అమలు చేశారని కుల్కచర్ల ఎస్.ఐ రమేష్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూఎన్నికల సందర్భంలో ప్రతి పౌరుడు మరియు రాజకీయ నాయకులు పాటించవలసిన కొన్ని కీలక నియమాలు సూచించడం జరిగింది.1)ఎన్నికల సంఘం మార్గదర్శకాలు ఖచ్చితంగా అనుసరించాలి.2) ఏ వ్యక్తి గౌరవం, జీవితం,కులం,మతం,సమాజం, ప్రాంతం,జన్మస్థలం తదితర అంశాలపై అవమానకరమైన,అబద్ధపు,ద్వేషపూరిత వ్యాఖ్యలు చేయకూడదు.ప్రజా వేదికల్లోనూ, సోషల్ మీడియా వేదికల్లోనూ ఇలాంటి చర్యలు పూర్తిగా నిషేధింపబడ్డాయి.3) ఓటుకు డబ్బు,బహుమతులు,మద్యం లేదా ఇతర ప్రయోజనాలు ఇవ్వడం-తీసుకోవడం చట్టపరంగా నేరం.ఎవరు ఇలాంటి చర్యలకు పాల్పడినా వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయి.4) అన్ని సోషల్ మీడియా గ్రూపుల అడ్మిన్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.తగిన పర్యవేక్షణ లేకుండా గ్రూపుల్లో అశాంతికి దారితీసే సందేశాలు, వదంతులు,తప్పుడు ప్రచారాలు ప్రచారం కావడానికి వీల్లేదు.గ్రూప్లో పోస్ట్ చేసిన అనుచిత విషయాలపై గ్రూప్ అడ్మిన్ కూడా చట్టపరమైన చర్యకు గురవుతారు.5) ఎన్నికల కాలంలో అక్రమ మద్యం తయారీ,రవాణా,విక్రయం,వినియోగం పూర్తిగా నిషేధం.ముఖ్యంగా కుల్కచర్ల మరియు చౌడాపూర్ మండలాల పరిధిలో ఇలాంటి అక్రమ కార్యకలాపాలు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగలరని అన్నారు.ప్రతి పౌరుడు బాధ్యతతో వ్యవహరించి,గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా మరియు నిష్పక్షపాతంగా జరిగేలా సహకరించాలి.పోలీసు శాఖ మరియు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినందున,ప్రజలు చట్టాన్ని పాటిస్తూ సహకరించాలని కోరినారు.

# డిసెంబర్ 1న ముదిరాజ్ మహాసభ

## తలపెట్టిన నిరసన కార్యక్రమం వాయిదా



ఎన్నికల నేపథ్యంలో వాయిదా వేసిన కాసాని వీరేష్ ముదిరాజ్మండలాల వారిగా అమరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతి సభలు నిర్వహించాలని పిలుపు.కుత్బుల్లాపూర్ నవంబర్ 29 ( ప్రజా గొంతుక )డిసెంబర్ 1న బీసీ"ఏ" సాధన కోసం ఇచ్చిన పిలుపును అఖిల భారత కోలీ సమాజ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ వాయిదా వేశారు.ఈ మేరకు ఆయన శనివారం హైదరాబాదులోని ఓ ప్రయివేట్ హోటల్లో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో ఈ వాయిదా విషయాన్ని ప్రకటించారు.పంచాయితీ ఎన్నికలను నిర్వహించాలని ప్రభుత్వం భావించడం ఎన్నికల కమిషన్ ఎన్నికల తేదీని ఖరారు చేయడం రాష్ట్రంలో పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి.నిరసన కార్యక్రమాలకు అడ్డంకులు కూడా తలెత్తాయి.అందుచేత డిసెంబర్ 1న ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు హైవే దిగ్బంధం నిరసన కార్యక్రమాలను వాయిదా వేస్తున్నట్లు వీరేష్ ప్రకటించారు.ఈ సందర్భంగా వీరేష్ మాట్లాడుతూ ... నేను ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ సోదరులు కార్యక్రమం నిర్వహించడానికి సన్నద్ధమయ్యారని అయినప్పటికీ మనలోని మన సోదరులు, బంధుమిత్రులు, ముదిరాజ్ నాయకులు ఎంతోమంది ఈ ఎన్నికల్లో పోటీ చేయాలని సంకల్పించారు.వారి విజయం మనందరి బాధ్యత అని మన సంఘటిత మద్దతు వారికి అత్యంత కీలకం అన్నారు. ఈ నేపథ్యంలో వారి అభ్యర్థన, సూచన మేరకు డిసెంబర్ 1న జరగాల్సిన హైవే దిగ్బంధం, ఇతర నిరసన కార్యక్రమాలను తాత్కాలికంగా వాయిదా వేయాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.ఎన్నికల నియమావళి పూర్తయిన వెంటనే సమావేశం నిర్వహించి,భవిష్యత్తులో మనం చేపట్టబోయే కార్యక్రమాల తేదీలను, తీరుతెన్నులను, మన పోరాటం తదుపరి దశ దిశ ఇవన్నీ సమష్టిగా చర్చించి నిర్ణయించుకుందామని పేర్కొన్నారు.



# అవకతవకలు లేకుండా ఎన్నికలు

## నిర్వహించాలి చండూరు ఆర్డీవో శ్రీదేవి

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్లో ఎలాంటి అవకతవకలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని చండూర్ ఆర్డీవో శ్రీదేవి పేర్కొన్నారు. ఈ నెల 11న జరిగే మొదటి విడత గ్రామపంచాయతీ పోలింగ్ పై శనివారం ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కు అధికారులు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీదేవి మాట్లాడుతూ పోలింగ్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రిసైడింగ్ ఆఫీసర్ స్ సమర్థవంతంగా పోలింగ్ నిర్వహించాలని కోరారు. మర్రిగూడ, నాంపల్లి మండలాలలో ఎలక్షన్ నిర్వహణపై మాస్టర్ ట్రైనర్స్ ఎంపీడీవోలు మున్నయ్య ,ఆర్కే శర్మ, తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్, దేవా సింగ్, ఎం ఈ ఓ లు, ఎంపీవోలు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# కల్లుగీత వృత్తిని ఆధునికరించాలి.

## నీరాను ప్రభుత్వమే ప్రచారం చేయాలి. ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 29)సూర్యాపేట మ: కల్లు గీత వృత్తిని ఆధునికరించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంతటి విజయ్ ఫంక్షన్ హాల్( వర్ధిల్లి బుచ్చి రాములు నగర్ లో ) జరిగిన కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభలను ఆమె ప్రారంభించి మాట్లాడుతూ వృత్తిని ఆధునికరించి, నీరా తాటి, ఈత ఉత్పత్తులను ప్రోత్సహించి యువతి, యువకులకు ఉపాధి కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నేటికీ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరుతో తాటి, ఈత చెట్లను నరికి వేయడం మూలంగా గీత వృత్తి రోజురోజుకు అంతరిస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బహుళ జాతి సంస్థల లాభాల కోసం పనిచేస్తున్నాయని విమర్శించారు. ఎన్నో పోషక విలువలు ఉన్న కల్లును ప్రచారం చేయకుండా బడా వ్యాపార వర్గాల ప్రయోజనాల కోసం పాలకులు పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యం నున్ ఆదాయ వనరుగా చూస్తూ విచ్చలవిడిగా మద్యానికి పర్మిషన్ ఇవ్వడం మూలంగా ఆ మద్యానికి బానిసై లక్షలాది కుటుంబాలు మృత్యువాతన పడుతున్నాయన్నారు. మద్యం వల్ల జరిగే నష్టాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రచారం చేయాలన్నారు.కల్లుగీత వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలి. కెజి కెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్రంలో కోటికి పైగా తాటి ఈత చెట్లు ఉన్నాయని, దీని ఆధారంగా రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు జీవిస్తున్నాయని వీరికి కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర 4 మహాసభలో కార్యదర్శి నివేదిక ప్రవేశ పెడుతూ ఆయన మాట్లాడుతూ లక్షలాదిమందికి ఉపాధి కల్పిస్తున్న కల్లుగీత వృత్తికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రణాళికలు రూపొందించాలన్నారు. రాష్ట్రంలో కల్లుగీత సొసైటీలలో 2,23,000ల మంది గీతా కార్మికులు ఉన్నారన్నారు. 4000 సొసైటీలు, 3600 టి ఎఫ్ టి లు ఉన్నాయని చెప్పారు. కల్లుగీత వృత్తిలో ఉపాధి, ఆధునీకరణ పద్ధతులు అవలంబించడం కోసం టాడి కార్పొరేషన్ ఉన్నప్పటికీ దాని కృషి నామమాత్రంగా ఉందని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్ లో కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం 60,70 కోట్లు మాత్రమే కేటాయించి,25,30 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణ కు ఇటీవల కాటమయ్య రక్షణ కవచం పంపిణీ చేపట్టి సంవత్సరం దాటినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా కేవలం 20,000 మందికి మాత్రమే కాటమయ్య రక్షణ కవచం ఇచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో కల్లుగీత కార్మికులకు పెన్షన్ 4 వేలకు, ఎక్స్గ్రేషియా 10 లక్షల పెంచుతామని ఇచ్చిన హామీలు నీటి మూటలు గాని మిగిలిపోయాయని ఆరోపించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని నందనములో గత టీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన నీరా, తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నేటికీ ప్రారంభించ లేదన్నారు. 8 కోట్లు వెచ్చించి నిర్మించిన మిషనరీ తుక్కుబట్టి పోయిందన్నారు.సుప్రజ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంతటి విజయ్ ఫంక్షన్ హాల్ (వర్ధిల్లి బుచ్చి రాములు నగర్ లో) హైదరాబాద్ కు చెందిన సుప్రజ హాస్పిటల్ ఎండి శిగ విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభలకు హాజరైన ప్రతినిధులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. ముగ్గురు డాక్టర్లు వచ్చిన ప్రతినిధుల ఆరోగ్యాన్ని పరిశీలించి, తగిన టెస్టులు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అంతకుముందు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభల ప్రారంభ సూచికంగా కల్లుగీత కార్మిక సంఘం జెండాను సీనియర్ నాయకులు పామన గుండ్ల అచ్చాలు ఆవిష్కరించారు. అమరవీరుల స్థూపానికి గీత సంగం సీనియర్ నాయకులు అబ్బ గాని బిక్షం పూలమాల వేసి నివాళి అర్పించారు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణ, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బాలగాని జయరాములు, ఎస్ రమేష్ కుమార్, మద్ది అంజిబాబు, బుర్ర స్వప్న అధ్యక్ష వర్గంగా వ్యవ్య రించారు. సంతాప తీర్మానాన్ని కల్లుగీతకార్మిక సంఘం రాష్ట్ర నాయకులు చౌగాని సీతారాములు ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో కౌడిన్య అమెరికన్ ఆఫ్ నార్త్ ఇండియా అసోసియేషన్ చైర్మన్ నాతి శ్రీనివాస్ గౌడ్, మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి లెల్లెల్ల బాలకృష్ణ, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు, జిఎంపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్,బ్యాండు, వాయిద్య కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు శాంత కుమార్ పాల్గొని సౌహార్ద సందేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు గౌని వెంకన్న, బాలే వెంకట మల్లయ్య, బూడిద గోపి, ఉషా గాని వెంకట నరసయ్య, ఎల్గూరి గోవింద్,బండ కింది అరుణ్, గాలి అంజయ్య, బైరు నరేందర్, చింతల మల్లేష్, భీమ గాని అంజయ్య, కక్కిరేణి సత్యనారాయణ, మద్ది అంజిబాబు, ఉయ్యాల నగేష్, గుణగంటి కృష్ణ, బత్తుల జనార్ధన్, బోడ పట్ల జయమ్మ, మద్దెల జ్యోతి, జెర్రిపోతుల కృష్ణ, నోముల వెంకన్న, సాయికుమార్, బట్టిపల్లి నాగ మల్లయ్య, గుండ గాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## ఇన్స్పైర్‌మనక్‌అవార్డ్స్‌రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన

తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక న్యూస్: జిల్లా కేంద్రంలో మూడు రోజులుగా నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ అబ్దుల్ నాగారం ఉన్నత పాఠశాల నుండి విద్యార్థి అతను తయారు చేసిన ఆటోమేటిక్ వాటర్ డిస్పెన్సర్ అనే ఎగ్జిబిట్ కి జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో నిలిచారు ఇందుకు గాను కలెక్టర్ గారి చేతుల మీదుగా అవార్డు మరియు ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది విద్యార్థిని గైడ్ చేసిన పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు శ్రీమతి లిల్లీని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు ఒక అబ్దుల్ నాగారం పాఠశాల నుండే 14 ఎగ్జిబిట్స్ లను జిల్లా స్థాయిలో ప్రదర్శించినందుకు కలెక్టర్ మరియు విద్యాశాఖ అధికారి అడిషనల్ కలెక్టర్ ఉపాధ్యాయ బృందాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులను ప్రత్యేకంగా లిల్లీని సుదర్శన్ బాబును ఖాదర్బాషాలను అభినందించారు.





## -సినిమా బ్యానర్ ను రిలీజ్ చేసిన

### గద్వాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు

-బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు-బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మరియు జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య-ఆర్ఎక్స్ ఫ్లోర్ బ్యానర్ నిర్మాత అతికూర్ రహమాన్నేడు హైదరాబాదులోని ఫిలిం ఛాంబర్ రామానాయుడు థియేటర్లో నిర్మాత గద్వాలకు చెందిన అతికుర్ రహమాన్ ఆధ్వర్యంలో లో ఆర్ఎక్స్ ఫ్లోర్ బ్యానర్ను రిలీజ్ చేయడం జరిగిందిఇప్పటికే గద్వాలకు చెందిన అనేక మంది నిర్మాతలు సినిమానిర్మాణములో గతంలో పాల్గొనడం జరిగింది గతంలో గద్వాల వ్యక్తుల నిర్మాణ సారథ్యంలో తోటబావి మరియు ఏం చేస్తున్నావ్ సినిమాలు వచ్చాయి ఏం చేస్తున్నావ్ సినిమా పరంగా బ్రహ్మాండంగా సక్సెస్ అయి ఈటీవీ2లో నేటికీ వస్తున్న విషయం తెలిసిందే ఎన్ వి ఆర్ నాగర్ దొడ్డి వెంకటరాములు బ్రదర్స్ నిర్మాణ సారథ్యంలో ఈ సినిమా వచ్చింది నేటి బ్యానర్ రిలీజ్ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య, నాగర్ దొడ్డి కిరణ్, రహమతుల్లా, యూనుస్, క్ క్యూ న్యూస్ రఫీ, షరీఫ్, నసరుల్లా ముక్తార్ సాధతుల్లా నాగార్జున తదితర గద్వాల మిత్రులు పాల్గొన్నారు

## సర్పంచులనుఏకగ్రీవంగా

### ఎన్నుకుంటే రూ.20 లక్షల చొప్పున అందిస్తాం

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి.కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ పదవిని ఏకగ్రీవంగా ఎన్నుకుంటే గ్రామ అభివృద్ధి కోసం మొత్తం రూ.20 లక్షలు మంజూరు చేస్తామని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ప్రకటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఈ మొత్తంలో రూ.10 లక్షలు ప్రభుత్వ నిధుల నుండి,మరిన్ని రూ.10 లక్షలు ఎమ్మెల్యే నిధుల నుండి విడుదల చేస్తామని ఆయన తెలిపారు.



## తెలుగు విశ్వవిద్యాలయంలో ఘనంగా దీక్షా దివస్ కార్యక్రమం

హైదరాబాద్ నవంబర్ 29 ( ప్రజా గొంతుక )తెలంగాణ రాష్ట్ర సాధనకై అకుంఠిత దీక్ష, దృఢ సంకల్పం తో కేసీఆర్ చేపట్టిన దీక్షా దివస్ కార్యక్రమాన్ని స్మరించుకోవడం కోసం శనివారం తెలుగు విశ్వవిద్యాలయం బి ఆర్ ఎస్ వి విద్యార్థి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు ఇతర విద్యార్థి నాయకులు కెసిఆర్ చిత్రపటానికి అమరవీరుల స్తూపం చిత్రపటానికి పుష్పాభిషేకం చేసారు. తదనంతరం తెలంగాణ తల్లి విగ్రహ రూపశిల్పి విశ్వవిద్యాలయం అధ్యాపకులు బివిఆర్ చారి ప్రారంభం ఉపన్యాసం ఇచ్చారు. బివిఆర్ చారి మాట్లాడుతూ.... కిషోర్ తన ప్రాణాలను ఫణంగా పెట్టి దీక్షా దివస్ పేరుతో ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించారని ఆ దీక్ష ఫలితంతోనే నేడు తెలంగాణ స్వరాష్ట్రం సాధ్యమైందని అదేవిధంగా తెలంగాణ తల్లి విగ్రహ రూపశిల్పనకు కేసీఆర్ సలహా సూచనల మేరకు స్వయంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించి ఈ రాష్ట్రానికి అందించాలని వారు గుర్తు చేసుకున్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు మాట్లాడుతూ.... కేసీఆర్ 60 ఏళ్ల తెలంగాణ ఆకాంక్షను అకుంఠిత దీక్ష పట్టుదలతో పట్టు విడవకుండా తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో 2009 నవంబర్ 29 నాడు దీక్షా దివస్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ దీక్షా దివస్ కార్యక్రమం మొదటినుంచి ఉమ్మడి ఆంధ్ర పాలకులు అడ్డంకులు సృష్టించిన అకుంఠిత దీక్షతో పట్టు విడవకుండా ఆమరణ నిరాహార దీక్షను కొనసాగించడంతో విద్యార్థి నాయకుల ఆత్మబలిదానంతో ఢిల్లీ పెద్దలు దిగొచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రకటనను చేశారని తెలిపారు. నాలాంటి విద్యార్థి నాయకులు లాటి దెబ్బలు లెక్కచేయకుండా ఆనాడు కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష కు మద్దతుగా నిలిచామని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ కుత్బుల్లాపూర్ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### తెలంగాణ మలిదశ ఉద్యమ అమరుడు పోలీస్ కృష్ణయ్య

## వర్ధంతి జయప్రదం చేయండి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పోలీసు కృష్ణన్న ముదిరాజ్ వర్ధంతి సభ గోడ పత్రికలు ఆవిష్కరణ స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమం తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల వెంకట నరసయ్య అధ్యక్షతన ఖమ్మం జిల్లా ఘనంగా నిర్వహించింది.గోడ పత్రికలు ఆవిష్కరణ అనంతరం తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు ముదిరాజ్ మాట్లాడుతూ. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడుతున్న తరుణంలో పోలీస్ కృష్ణయ్య పోలీస్ డిపార్ట్మెంట్లో సర్వీసులో ఉండి ఆయన కుటుంబాన్ని కూడా ఆలోచించకుండా తెలంగాణ వస్తదో రాదో అనే ఆందోళనతో వారి ప్రాణాన్ని బలిదానం ఇచ్చి తెలంగాణ ఉద్యమానికి మరింత ఊపిరి పోసిన కృష్ణయ్య ముదిరాజ్ త్యాగాలకు గుర్తుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి యొక్క విగ్రహాన్ని రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాదులో విగ్రహావిష్కరణ చేయాలని అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ట్యాంక్ బండ్లపై పోలీస్ కృష్ణయ్య విగ్రహాల ఆవిష్కరణ చేయాలని వారి వర్ధంతి జయంతులను కూడా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. బిసి ఎఫ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ములకలపల్లి సంగమేశ్వర రావు మాట్లాడుతూ. పోలీస్ కృష్ణయ్య త్యాగాలను గుర్తించి వారు జన్మించిన కామారెడ్డి జిల్లాకు పోలీస్ కృష్ణయ్య జిల్లాగా నామకరణం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పోలీస్ కృష్ణయ్య వర్ధంతి కార్యక్రమలు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో పిట్టల రాంబాబు ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ సహాయ కార్యదర్శి నర్ల శేషయ్య ముదిరాజ్, ఎరకల రమేష్ ముదిరాజ్, యూత్ నాయకులు తవడ బోయిన కృష్ణ ముదిరాజ్, తెలంగాణ ఉద్యమకారుడు లింగన్న బోయిన సతీష్ ముదిరాజ్, వెంగంపల్లి సురేష్ ముదిరాజ్, లింగన బోయిన నరేష్ ముదిరాజ్, ముద్రబోయిన కోటి ముదిరాజ్, తదితర ముదిరాజ్ బంధువులు పాల్గొన్నారు.



## భక్తులకు అన్నదాన కార్యక్రమం

– అన్నదాత: జనార్ధన్ గౌడ్ అమరవాయి నివాసిజోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దలోనిపల్లి గ్రామంలో శ్రీ స్వయంబు శ్రీ కృష్ణ స్వామి దేవస్థానం నందు ప్రతి శనివారం అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. అన్ని దానాల కన్నా అన్న దాన%శీ% గొప్ప అని భావించి దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగ కుండా దాతల నుండి అన్నదాన కార్యక్ర మం సేకరించి దేవాలయ ఈవో పురందర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అన్నదాత: జనా ర్దన్ గౌడ్ అమరవాయి గ్రామ నివాసి స్వామివారికి ఇచ్చిన ముక్కు చెల్లిం చుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ స్వామి అర్చకులు కృష్ణయ్య పాండురంగ స్వామి అన్నదాన కమిటీ సభ్యులు తదిత రులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# యజమాని ఇంట్లో దొంగతనం చేసిన మహిళ అరెస్ట్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం వేపలగడ్డ గ్రామంలోని లింగం మాలకొండ రెడ్డి ఇంటి పనిమనిషి సుజాతనగర్ గ్రామానికి చెందిన కావేటి కృష్ణవేణి అను మహిళ గత మూడు సంవత్సరాల నుండి ఆ ఇంట్లో పనిచేస్తూనమ్మకంగా ఉంటూ ఇంటి యజమానికి తెలియకుండా ఆ ఇంట్లో కబోర్డ్ లోదాచిన సుమారు 7139 గ్రాముల వెండి వస్తువులను మరియు 11.9 గ్రాములు గల బంగారపు వస్తువులను దొంగలించి అట్టి వస్తువులను కృష్ణవేణి మరియు ఆమె భర్త అయిన కావేటి రాంబాబు కలిసి కొత్తగూడెం చిన్న బజారులో అమ్మినారు. ఫిర్యాది లింగమాల కొండారెడ్డి ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దొంగతనం చేసిన కృష్ణవేణిను, అందుకు సహకరించిన ఆమె భర్త రాంబాబును, అదే విధంగా అట్టి దొంగ వస్తువులను అమ్మిన మాధవాచారి మరియు శోభన్ చారీను, గోల్డ్ షాప్ యజమానులను ఈరోజు చుంచుపల్లి సిఐ అరెస్టు చేసి వారి వద్ద నుండి కేసు యొక్క బంగారం.వెండి సామాన్లనుస్వాధీనపరచుకోవడంజరిగింది.గోల్డ్ మరియు వెండి రికవరీ చేసి కేసును చేదించి నిందితుల వద్ద నుండి బంగారం మరియు వెండి సొమ్మును రికవరీ చేసిన చుంచుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాయల వెంకటేశ్వర్లు , సుజాతనగర్ ఎస్సై రమాదేవి సుజాతనగర్ సిబ్బందినీ,క్లూస్ టీం సిబ్బంది అయిన శోభన్ ను, కొత్తగూడెం సబ్ డివిజన్ డీఎస్పీ అబ్దుల్ రహమాన్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

# ప్రజాస్వామ్య విలువలను కాపాడండి



- ఓటు హక్కు రాజ్యాంగం మనకు ఇచ్చిన వజ్రాయుధం- డబ్బు జోలికొస్తే గ్రామం ఎదగదు%ా% ఓటు గౌరవిస్తేనే అభివృద్ధి వికసిస్తుంది -సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు కే.మోహన్ రావు జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలో జరుగుతున్న స్థానిక సర్పంచ్ ఎన్ని కల వేళ పలు గ్రామాల్లో బడా బాబులు డబ్బు సంచులతో తిరుగుతూ ఏకగ్రీవం పేరుతో ప్రజాస్వామ్యాన్ని మూలాలు కొరికే ప్రయత్నాలు చేస్తున్నారని సీనియర్ సిటిజన్ ఫోరం జిల్లా అధ్యక్షులు మోహన్ రావు ఆవేదన వ్యక్తం చేశారు.డబ్బు అద్దెకు తెచ్చే నిశ్శబ్దం గ్రామానికి శాపమని, ఓటు ద్వారా వచ్చే నాయకత్వమే నిజమైన మార్పుకు విత్తనమని ఆయన స్పష్టం చేశారు. అభివృద్ధి కోసం నోట్ల కట్టలు కాదు, ప్రజల సంకల్పమే ప్రధాన శక్తి అన్నారు.ప్రతి ఓటు ఒక గ్రామ భవిష్య త్‌కు పెట్టే పునాది రాయి, దానిని ఎవరూ కొనలేరని, కొనివ్వకూడదని మో హన్ రావు ప్రజలకు సందేశం ఇచ్చారు. గ్రామాలు ప్రజాస్వామ్య దీపాలను వెలిగించాలని, డబ్బు నీడలో కాకుండా ఓటు వెలుగులోనే నిజమైన అభివృద్ధి పయనించ గలదని పిలుపునిచ్చారు.



# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగినది అశ్వాపురం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/29పినపాక ఎమ్మెల్యే పాయం ఆశీస్సులతో అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ మరియు వార్డు సభ్యుల నామినేషన్ దాఖలు -:ఓరుగంటి బిక్షమయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుఈ రోజు అశ్వాపురం గ్రామపంచాయతీ ఎన్నికల్లో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కలేటి వీరయ్యతో పాటు వార్డు అభ్యర్ధులు తమ నామినేషన్ పత్రాలు ఎన్నికల అధికారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేపాయం వెంకటేశ్వర్లు వారికి శుభాకాంక్షలు తెలిపారు. నామినేషన్ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్ష్మయ్య, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి ఓరుగంటి రమేష్ బాబు, మట్టా వీరభద్రారెడ్డి, గొల్లపల్లి నరేష్, హర్ష నాయక్, కోలా శశికాంత్ తదితరులు పాల్గొన్నారు



# ఏకగ్రీవాలు వల్లప్రజలసామాజికంగా, ఓటు హక్కు కోల్పోయినట్లు

-ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయి ... -ఏకగ్రీవాలపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించండి-బహుజన రాజాసమితి డిమాండ్ జోగులాంబగద్వాల్ జిల్లాలోని వివిధ గ్రామ పంచాయతీలలో జరుగుతున్న ఏకగ్రీవాలపై సమగ్ర విచారణ జరిపించా లని బహుజన రాజ్య సమితి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని వాల్మీకి గారు విలేకరుల సమావేశంలో. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఏకగ్రీవా లు జరుగుతున్న గ్రామ పంచాయతీలలో ఎన్నికల సంఘం సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఏకగ్రీవ ఎన్నికల వల్ల కులం,డబ్బు ప్రాతిపదికన కేవలం పెత్తందారులకు,ధనవంతులకు మాత్రమే రాజకీయ అవకాశం ఉంటుం దని అన్నారు.లక్షలు,కోట్లు ఖర్చు పెట్టి ఏకగ్రీవాలు చేసుకున్న అభ్యర్థులు గ్రామ అభివృద్ధికి ఏం కృషి చేస్తారని ప్రశ్నిం చారు. ఏకగ్రీవ ఎన్నికల ద్వారా ప్రజలు రాజ్యాంగం కల్పించిన ఓటు వేసే హక్కును,ఎన్నికలలో పోటీ చేసే హక్కు, నచ్చిన ప్రజా ప్రతినిధిని ఎన్నుకునే హక్కు కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక స్వపరిపాలన ప్రధాన ఉద్దేశం ప్రజలు చైతన్యవంతమై రాజకీయ కార్యకలాపాలలో పాల్గొనేలా చేయడమే అని అన్నారు. ఏకీభవం రాజ్యాంగ విరుద్ధం అని అన్నారు. ఓటర్లు అందరు కూడా మరొకసారి తెలుసుకోవాల్సిన బాధ్యత మీ పైన ఉంది అని రాజ్యసమితి పూర్తి చేసింది.



# -చిన్న భీమా రాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించిన

-బిజెపి యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా కోటి దొడ్డి మండలం ఇటీవల మృతి చెందిన నందిన్నె మాజీ సర్పంచ్ చిన్న భీమారాయుడు చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె స్నిగ్ధ రెడ్డి గారు.. చిన్న బీమా రాయుడు మృతి హత్య అని పోలీసులకు తెలడం తో నింధితులను పోలీసులు అరెస్ట్ చేసారు..కొంత మంది నిందితులు బయట ఉన్నారని , మిగిలిన నిందితులను త్వరలో పట్టుకొని జిల్లాలో ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చూడాలని జిల్లా పోలీసులను కోరారు.. భీమా రాయుడు కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు,బిజెపి నాయకులు ఢిల్లీవాల కృష్ణ ,రాజు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు..



# భువనగిరిలో దీక్ష దివస్




దీక్ష దివసు అంటే చరిత్ర మలుపు తిప్పిన రోజు భువనగిరి నవంబర్ 29 ప్రజా గొంతుక ప్రతినిధిభువనగిరి జిల్లా కేంద్రంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దీక్ష దివస్ కార్యక్రమం లో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మాజీ శాసనసభ్యులు పైల్ల శేఖర్ రెడ్డి పాల్గొన్నారు వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సకల జనులను ఏకం చేసి రాష్ట్ర సాధన కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చావో రేవో అని రాష్ట్ర సాధన కోసం విరోచితమైన పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగిందన్నారు దీక్ష దివస్ అంటేని చరిత్ర 29 నవంబర్ 2009 కెసిఆర్ చేపట్టిన దీక్ష దివస్ చరిత్ర మలుపు తిప్పిన రోజు అని వారన్నారు రాష్ట్ర కోసం సమర శంఖంపూరించిన రోజని అన్నారు ఒక బక్క పల్చని వాడి దీక్ష యావత్ తెలంగాణను ఏకం చేసింది అన్నారు ఢిల్లీ కోటలను బద్దలు కొట్టి ఆంధ్రా నాయకులకు కుట్రలను చేదించి తెలంగాణ రాష్ట్రానికి టిఆర్ఎస్ పార్టీ దిక్సూచి అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ బూడిద బిక్షమయ్య గొంగిడి సునీత కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చింతల వెంకటేశ్వర్ రెడ్డి సందీప్ రెడ్డి మాజీ జడ్పిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏర్పుల వెంకటేశం ను గెలిపించండి



ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి వలిగొండ నవంబర్ 29 ప్రజా గొంతుక ప్రతినిధి.మండల పరిధిలోని వేములకొండ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఏర్పుల వెంకటేశమును భారీ మెజార్టీతో గెలిపించాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు శనివారం వేములకొండ కాంగ్రెస్ పార్టీసర్పంచ్ అభ్యర్థి ఏర్పుల వెంకటేశును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలిపించినట్లయితే వేములకొండ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి ఏర్పుల వెంకటేశు నుఅభినందించారు ఈ కార్యక్రమంలో నీరజారెడ్డి పులి పలుపూల రాములు రసూల్ ఎలగందుల కృష్ణమూర్తితదితరులు పాల్గొన్నారు

# పోలింగ్ నిర్వహణకు పూర్తి బాధ్యత

## పిఓలదే మర్రిగూడ ఎంపీడీవో మున్నయ్య.



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): పోలింగ్ స్టేషన్లో పోలింగ్ సరైన నిర్వహణకు ప్రిసైడింగ్ అధికారులే పూర్తి బాధ్యత వహిస్తారని ఎంపీడీవో మున్నయ్య అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పిఓలకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్లు ఉదావ త్ లచ్చిరాం బల్తీ రజినీకాంత్ శిక్షణ ఇవ్వగా ఎంఈఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పన కు సహకరించాలని జోనల్ కమిషనర్

## హేమంత్ భోర్కడేను కోరిన కార్పొరేటర్



శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 29 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలనీ డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే ను శనివారం జోనల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడేతో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం, ఖజాగుడ కుమ్మరి బస్తీ, నానక్ రామ్ గుడా, కేశవ నగర్, నేతాజీ నగర్, నల్లగండ్ల హుడా కాలనీలలో సీసీ రోడ్లు దెబ్బ తినడం వల్ల చిన్న పాటి వర్షానికి గుంతలలో నీరు నిలిచి స్థానిక ప్రజలు రాకపోకలకు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని తక్షణమే నూతన రోడ్లు వేయించాలని అలాగే గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని జనాభా దృశ్య రోడ్డు వెడల్పు కూడా చేయవలసిన అవసరం ఉందని కార్పొరేటర్ జోనల్ కమిషనర్ ని కోరారు. గచ్చిబౌలి డివిజన్ విస్తారమైన ప్రాంతం కాబట్టి, ఇక్కడ అన్ని రాష్ట్రాల ప్రజలు నివసిస్తారని, స్థానికుల మౌలిక వసతుల కోసం తగిన నిధులు మంజూరు చేయవలసిందిగా జోనల్ కమిషనర్ ని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించి ప్రస్తావించిన పనులపై తక్షణమే అంచనా వేసి తగిన నిధుల మంజూరు కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ మాజీ ఉపాధ్యక్షులు తిరుపతి, సీనియర్ నాయకులు రాజు, శ్రీను, గోవిందా తదితరులు పాల్గొన్నారు.

# దామెర భీమనపల్లి పాఠశాలకు 5స్టార్ రేటింగ్



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలంలోని దామర భీమనపల్లి ప్రాథమిక పాఠశాలకు స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ 2005, 26 సంవత్సరంలో 5స్టార్ రేటింగ్ దక్కిందని ప్రధానోపాధ్యాయుడు లచ్చిరాం తెలిపారు. ఉచ్ఛ హరిత లక్ష్యం సాధనలో దేశంలోని పాఠశాలల అభివృద్ధి ఎలా ఉందనే విషయం తెలుసుకునేందుకు కేంద్ర విద్యా అక్షరాస్యత శాఖ స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఆయన పేర్కొన్నారు.

ఆదివారం30 నవంబర్2025

RNI:TGTEL/25/A1032

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## స్థానిక ఎన్నికలలో ఎర్రజెండలు కలిసి పోటీకి సిద్ధం

కమ్యూనిస్టులను గెలిపించండిప్రజా గొంతుక నవంబర్ 29 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రదినిధి ములకలపల్లి:రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో ములకలపల్లి మండల వ్యాప్తంగా 20 గ్రామ పంచాయతీలలో సిపిఎం, సిపిఐ,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీలు కలిసికట్టుగా పోటీ చేయనున్నట్లు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నరాటి ప్రసాద్,మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్ తెలియజేశారు.శనివారం ములకలపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన మూడు పార్టీల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.మండలంలో అనేక సమస్యలు పరిష్కరించాలని పోరాటాలు నిర్వహిస్తున్న కమ్యూనిస్తులను గెలిపించాలని,మండల వ్యాప్తంగా పేదల పక్షాన నిలబడి అనేక ఉద్యమాలు,పోరాటాలు నిర్వహించిన చరిత్ర,పేదవార్గాలకు అండగా నిలిచిన కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులకు ఓటు వేయాలని తెలియజేశారు.అట్లాగే మండల వ్యాప్తంగా పోడు ఉద్యమం ద్వారా వేల ఎకరాలు భూమి పేదల చేతిలో ఉండటానికి కమ్యూనిస్టు పార్టీలు నిర్వహించిన సుదీర్ఘ పోరాటాల ఫలితమేనని అన్నారు.భవిష్యత్తులో పేదవారికి అండా,దండ ఒక్క ఎర్ర జెండా మాత్రమేనని కావున మండల వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో కల్లూరి కిషోర్,ముదిగొండ రాంబాబు,పోతుగంటి లక్ష్మణ్,కోర్స రామకృష్ణ,గౌరి నాగేశ్వరావు,రవికుమార్,రావుజా,పి వెంకటేశ్వర్లు,మధు,అమల,నారటి రమేష్,సి హె చ్ వెంకటేశ్వర్లు,సాయి మరియు ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నామినేషన్వేయడం జరిగింది




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/29 సారపాక పంచాయతీ నిరంతరం ప్రజాల పక్షాన ఉద్యమాలు పోరాడుతున్న సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు సారపాక పంచాయతీ లో16వ వార్డులో నామినేషన్ వేయడం జరిగింది ,అందుకు ప్రజల తరపున పోరాడుతున్న ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల కోసమే పనిచేస్తున్న నాయకుడు బత్తుల వెంకటేశ్వర్లు అందుకు 16వ వార్డులో ప్రజలందరూ తనని గెలిపించి ఇంకా మరింత ప్రజా ఉద్యమాలకు ప్రాణం పోయవలసిన అవసరం ప్రజలపైనే ఉందని అన్నారు, అదేవిధంగా ఈరోజు పంచాయితీ వార్డులుకు గాని సర్పంచ్లు కు పోటీలు పడుతున్న పరిస్థితి ప్రజల పక్షాన పోరాటాలు చేసేవారు కరువయ్యారు కానీ ఎన్నికలు వస్తే కుప్ప తప్పులుగా పోటీ పడుతున్న పరిస్థితి ఒక్క పని చేయనివారు ఇళ్లల్లో నుంచి బయటకు రానివారు ఈరోజు బయటికి వచ్చి నామినేషన్లు విపరీతంగా చేస్తున్న పరిస్థితి ఇది ప్రజాస్వామ్యం కాబట్టి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల్లో నిలబడు తున్నారు ఒకవేళ గెలిచిన వారు ప్రజలకి పనిచేయాలని తెలిపారు ఎంతో గంత డబ్బులు పెట్టి వార్డునెంబర్లు గ గెలిచి వారి ఇంట్లో ఉంటే సరిపోదని ప్రజల కోసం ప్రజల తరపున పనిచేసే వాళ్ళని గెలిపించుకోవాలని వారికి ఓటు వెయ్యాలని ఈ సందర్భంగా కోరుతున్నారు. అంతేకాకుండా సర్పంచిగా పోటీ చేసిన ప్రతి ఒక్కరూ పోటీలో నిలబడాలని కూడా ఈ సందర్భంగా కోరుతున్నాం వార్డు నెంబర్లు ఇతర చేసుకోవచ్చు కానీ సర్పంచులు చేసుకోకుండా నిలబడితే బాగుంటుందని అన్నారు అందుకు ప్రజలు పక్షాన పని చేసే బత్తుల వెంకటేశ్వర్లు వార్డు నెంబర్ గా గెలిపించుకోవాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యురాలు పాపినేని సరోజన సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు



## కొండాపూర్ లో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 29 (ప్రజాగొంతుక) : కొండాపూర్ డివిజన్ పరిధిలోని బంజారా బస్తీ కాలనీలో రూ. 19 లక్షల 90 వేల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై, కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజల సంక్షేమం, శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తోందని తెలిపారు. బంజారా బస్తీ కాలనీలో కొత్త సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభించడం కాలనీ వాసులకు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తుందని చెప్పారు. మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని, నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 1650 కోట్ల నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లిని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. సీసీ రోడ్లు సహా అన్ని అభివృద్ధి పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ట్రాఫిక్ రహిత, సౌకర్యవంతమైన రవాణా వాతావరణం కల్పించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, శేరిలింగంపల్లిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే గాంధీ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని బ్రేక్స్ పై చర్యలుతీసుకోవాలి



ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు మున్సిపల్ కమిషనర్ గారికి వినతిపత్రం ఇవ్వనైనది... శనివారం రోజున జమ్మికుంటలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము మాట్లాడుతూ, జమ్మికుంట పట్టణంలోని శ్రీరామ హాస్పిటల్ పక్కకు పేరుతో నడుస్తున్న బేకరీ ఎలాంటి మ్యానుఫ్యాక్చరింగ్ అనుమతులు లేకుండా కేక్స్, పఫ్స్, బ్రెడ్స్, మరియు బిస్కెట్స్ తయారు చేస్తున్న అన్నారు. బ్రేక్స్ పై గతంలో ఫుడ్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేయగా తనిఖీలు చేసిన ఫుడ్ ఇన్స్పెక్టర్ బేకరీలో కాలం చెల్లిన కెమికల్స్ గుర్తించినారు అని అన్నారు. కాలం చెల్లిన కెమికల్స్ ను అక్కడే పారబోసి ఇట్లాంటి ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎలాంటి మ్యానుఫ్యాక్చరింగ్ లేని బేకరీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు.




## నల్గొండ కవనెంట్ చర్చిలో 22 వీల్ చైర్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ...ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:29 ఇండియన్ క్రిస్టియన్ మినిస్ట్రీస్ సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ శక్తి న్యూ వాయిసెస్ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని కవనెంట్ చర్చిలో 22 వీల్ చైర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు వీల్ చైర్స్ ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈ కార్యక్రమానికి తనను ఆహ్వానించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా 320%జు% గవర్నర్ రేపాల మదన్మోహన్ మాట్లాడుతూ..ఇండియన్ క్రిస్టియన్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో గత సంవత్సరం 30 వీల్ చైర్ లను పంపిణీ చేయగా ఈ ఏడాది 22 వీల్ చైర్ లను పంపిణీ చేయడం జరిగిందని, మరో రెండు మూడు నెలల్లో మరో 40 వీల్ చైర్ లను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న ఇండియన్ క్రిస్టియన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు సాల్మన్, కార్యక్రమ నిర్వహణకు కృషిచేసిన లయన్స్ క్లబ్ శక్తి న్యూ వాయిసెస్ జోన్ చైర్పర్సన్ పసలపూడి ఝాన్సీరాణి లకు అభినందనలు తెలిపారు. నిరుపేదలకు సహాయ సహకారాలు అందించాలనే భావనతో అమెరికాలో ఉన్న సాల్మన్ తో మాట్లాడి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కె వి ప్రసాద్,సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సతీష్ కుమార్ కోడె, పుట్ట వెంకన్న, బిషప్ సమర్పన్ కుమార్, సెక్రెటరీ మాధవి, ట్రెజరర్ కరుణ, విజయ, తబిత, ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి మండలం వివాహిత దారుణ హత్య.



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ ,చింతపల్లి): చింతపల్లి మండలం పాలెం తండా గ్రామంలో వివాహిత సభావాత్ జ్యోతి (30) దారుణ హత్యకు గురైన ఘటన నాలుగు రోజుల క్రితం జరుగగా ఆలస్యంగా వెల్లోకి వచ్చింది .భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. జ్యోతి హాత్యతో పాలెం తండాలో ఉద్రిక్త వాతావరణం గా చోటు చేసుకుంది. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియవలసి ఉందని తెలిపారు.



## పదవి విరమణ మహోత్సవం

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) చౌటుప్పల్ మండలం జడ్పి.హెచ్.ఎస్ కొయ్యలగూడెం ఎస్.ఏ ఆంగ్లం పులి కంటి కరుణశ్రీ ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఘనంగా సత్కరించిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల శాఖ అధ్యక్షులు కె. శ్రీను మండల కోశాధికారి వి. నరేష్ మండల కార్యదర్శి జి .వెంకటేశ్వర్లు యుటిఎఫ్ సీనియర్ సభ్యులు శోభారాణి బాబు కాజా తదితరులు పాల్గొనారు.



## అధికారులతో కలిసి కైదమ్మ కుంట

### చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 29 (ప్రజాగొంతుక) : హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువులను సుందరీకరణ లో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ వారి సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునరుజ్జీవనంలో భాగంగా సుందరీకరణ, పునరుద్ధరణ పనులను ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, ఇరిగేషన్, జలమండలి, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కైదమ్మ కుంట చెరువులలో మురుగు నీరు కలవకుండా ఇరిగేషన్ అధికారులు గతంలో యుజిడి పైప్ లైన్ చేపట్టడం జరిగిందని, ప్రభుత్వం, పరిశ్రమలు సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్థవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుందని, ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది" అని అన్నారు. ఎన్నో ఏండ్ల సమస్యలు తీరుతాయని సీఎస్ఆర్ ఫండ్స్ వల్ల స్వచ్ఛమైన మంచినీటి చెరువుగా మారనుందని తెలిపారు. నెక్సస్ సెలెక్ట్ మాల్స్ అధికారులు మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుందరికరణ చేపట్టుటకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువులను సంరక్షిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, ఇరిగేషన్ అధికారులు డీఈ.రాజశేఖర్, ఏఈ,గులాం మొయినుద్దీన్, జిహెచ్ఎంసీ అధికారులు డీఈ.శ్రీదేవి, ఏఈ. ప్రతాప్, జలమండలి మేనేజర్ శ్రీహరి, సిఎస్ఆర్ ఐటి సంస్థ ప్రతినిధులు చైతన్య నాయకులు సుదేశ్, సాదిక్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం30 నవంబర్2025

# ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్‌కు యాదవ మహాసభ ఘన సన్మానం




శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 29 (ప్రజాగొంతుక) : అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి అఖండ మెజారిటీతో శాసన సభ్యుడిగా ఎన్నికై యాదవ సమాజానికి గౌరవ కిరీటం చేర్చిన గౌరవ ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్ సన్మాన మహెూత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హాజరై ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. యాదవ జాతి అభివృద్ధి, సామాజిక శక్తీకరణలో ఎమ్మెల్యే గారి సేవలు విశేషమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, చిన్న శ్రీశైలం యాదవ్, ఆర్. లక్ష్మణ్ యాదవ్, రవీందర్ యాదవ్, గొర్ల యశ్వంత్, రాజ్ యాదవ్, గడ్డం రవి యాదవ్, పాములేటి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రెండవ విడత నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు


# పూర్తి: కలెక్టర్ డాక్టర్ సత్య శారద




ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట జిల్లాలో గ్రామ పంచాయతీ రెండవ విడత నామినేషన్ల స్వీకరణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం తెలిపారు.ఇప్పటికే మొదటి విడతలో వరంగల్ రెవెన్యూ డివిజన్ లోని మూడు మండలాల్లోని 91 గ్రామ పంచాయతీలు, 800 వార్డ్ సభ్యుల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల షెడ్యూల్ ను అనుసరిస్తూ శనివారం సాయంత్రం నాటితో సజావుగా పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఈ నెల 30 నుండి డిసెంబర్ 02వ తేదీ వరకు రెండవ విడతలో నర్సంపేట రెవెన్యూ డివిజన్ లోని దుగ్గొండి, నల్లబెల్లి మండలాల్లో, వరంగల్ రెవెన్యూ డివిజన్ లోని సంగె%శీ%, గీసుగొండ మండలాల పరిధిలోని 117 సర్పంచ్ స్థానాలకు, 1008 వార్డు స్థానాలకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో నామపత్రాలు దాఖలు చేయవచ్చని, డిసెంబర్ 02 చివరి తేదీ అని కలెక్టర్ సూచించారు. అన్ని కేంద్రాలలో హెల్ప్ డెస్క్ లు అందుబాటులో ఉంచామని అన్నారు. ఎన్నికల నియమావళిని విధిగా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని వర్గాల వారు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద కోరారు .

# నన్ను గెలిపిస్తే భద్రాచలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా.ప్రదీప్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఇప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి పీఠాన్ని ఎక్కిన వారు మాటలు తప్పచేతల్లోఅభివృద్ధినిచూపించలేదని,తనను గెలిపిస్తే భద్రాచలం పంచాయతీని అభివృద్ధి పథంలోకి తీసుకువెళతానని హామీ ఇచ్చారు స్వతంత్ర అభ్యర్థి పూనెం ప్రదీప్ కుమార్.భద్రాచలం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్న పూనెం ప్రదీప్ కుమార్ నామినేషన్ల చివరి రోజు అయిన శనివారం నాడు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో



నామినేషన్ పత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం నిజమైన అభివృద్ధి కోసం ప్రజలు తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. తన విజయం వ్యక్తిగత గెలుపు కాదని,పట్టణ అభివృద్ధికి ప్రజల ఆశయాలకు ప్రతీకగా భావిస్తానని తెలిపారు. భద్రాచలంలో ప్రధానంగా పరిష్కారం కావాల్సిన సమస్యలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతానని చెప్పారు.పట్టణంలోని అన్ని కాలనీలలో మౌలిక సౌకర్యాల కల్పన,పరిసరాల శుభ్రత, పట్టణ సుందరీకరణ,కాలువల విస్తరణ,రహదారుల మరమ్మతులు, ముంపు నివారణ చర్యలు వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటానని ప్రకటించారు.పార్టీలకు అతీతంగా,ప్రజలే తన బలం అని నమ్ముతున్నానని,వారి నమ్మకమే విజయం దిశగా నడిపిస్తుందని పూనెం ప్రదీప్ కుమార్ ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. ఎవరి ఒత్తిడులూ, ఎలాంటి రాజకీయ స్వార్థాలూ లేకుండా స్వతంత్ర అభ్యర్థిగా భద్రాచలం గ్రామాభివృద్ధి,ప్రజలకు నిస్వార్థ సేవ అందించడమే తన లక్ష్యమని పునరుద్ఘటించారు.ఈ నామినేషన్ కార్యక్రమంలో రేపాక రామారావు గుప్తా, గుమ్మలూరి శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు.

# లక్ష్మీపూర్ అంగన్వాడి కేంద్రంలో ఆకస్మిక తనిఖీ



జగిత్యాల జిల్లా నవంబర్ 29 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లక్ష్మీపురం గ్రామం అంగన్వాడీ కేంద్రంలో ఏసిడిపిఓ అరవింద సూపర్వైజర్ జానకి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏసిడిపిఓ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలతో కాసేపు ముచ్చటించారు. పిల్లలను ఏమి తిన్నారని ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తూ,చాలా శుభ్రంగా నిర్వహిస్తున్నారని సూపర్వైజర్ సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రతి రోజు ఇదే విధంగా ఉండాలని అంగన్‌వాడీ సిబ్బందికి చెప్పారు. కిచెన్ గదిని పరిశీలిస్తూ.. కోడిగుడ్లు స్టాక్ వచ్చినపుడు వాటిని చెక్ చేసుకుని తీసుకోవాలి అన్నారు. ప్రతి రోజు పిల్లలకు పాలు ఇస్తున్నారా. అంగన్వాడీ కేంద్రంలో మొత్తం ఎంత మంది పిల్లలు ఉన్నారు.ఈరోజు ఎంత మంది వచ్చారు.వారికి మెనూ ప్రకారమే భోజనం పెడుతున్నారా అని ఏసిడిపిఓ అంగన్వాడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రం పరిసరాల్లో పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఏం స్వప్న మానాల తిరుమల అంగన్వాడి ఆయా లక్ష్మి తల్లులు పిల్లలు తదితరులు ఉన్నారు



# బీసీలకు సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల జిల్లా నవంబర్ 29 ప్రజా గొంతుక న్యూస్జగిత్యాల జిల్లా ధర్మపురి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.బీసీల కోసం నిజమైన పోరాటం చేస్తూ ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే. కానీ కేటీఆర్ మాత్రం బీసీల పేర్లు చెప్పుకుంటూ ముసలి కన్నీళ్లు కారుస్తున్నారు. అసెంబ్లీలో అన్ని పార్టీల ఏకాభిప్రాయంతో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధైర్య నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర భవిష్యత్‌కి ముఖ్యమైన ఈ తీర్మానం వచ్చినప్పుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడిగా సభకు రాకపోవడం ప్రజలు గమనించాలి. బీసీల కోసం మాటలు చెప్పడం సులువు, కానీ అసెంబ్లీలో హాజరై మద్దతు ఇవ్వడం నిజమైన కర్తవ్యము. అది బీఆర్ఎస్ చేయలేదు" అని మంత్రి తీవ్ర స్థాయిలో విమర్శించారు."మా పార్టీ పక్కా బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాల పార్టీ. మా నాయకుడు అన్ని వర్గాలను బీసీ నుండి ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల వరకు కలుపుకునే నాయకుడు. ఈ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం సామాజిక న్యాయం, సమానత్వం,అవకాశాల పంపిణీ కోసమని జగిత్యాల జిల్లా అధ్యక్షుడుగా ఒక బీసీ నాయకుడిని నియమించడం జరిగిందని,ఇది మా పార్టీ వైఖరి, మా తత్వం, మా నిబద్ధత" అని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ధర్మపురి నియోజకవర్గం అభివృద్ధి దిశగా వేగంగా దూసుకుపోతోంది. రోడ్లు, డ్రైనేజీలు, నీటి సదుపాయాలు, సంక్షేమ పథకాలు ప్రతి విషయంలో ప్రజలు మార్పును స్పష్టంగా చూస్తున్నారు.మా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒకొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తుంది. డబుల్ బెడ్‌రూం గృహాలు, గ్రాప్ పథకాలు, మహిళలకు ఆర్థిక శక్తివంతం,రైతులకు భరోసా ప్రతి రంగంలో నిర్ణయాలు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే విధంగానే ఉన్నాయి" అని వివరించారు.బీసీల అభివృద్ధి మాటలో కాక, పనిలో ఉండాలి. ఈ రాష్ట్రంలో రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా బీసీలను బలోపేతం చేయడానికి మేము తీసుకుంటున్న నిర్ణయాలకు ప్రజల మద్దతు వస్తోంది. బలహీన వర్గాల కోసం పోరాటం కొనసాగుతూనే ఉంటుంది" అని చెప్పారు.

# లింగంపల్లి బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా మద్దికుంట రాధ...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడంలో గల్లి నుండి ఢిల్లీ వరకు పోరాటం చేసిన ఉద్యమకారురాలు , మాజీ పిఎస్ఎస్ వైస్ చైర్మన్ మద్దికుంట రాధా ను లింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే పల్లాకు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ,మండల గ్రామ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. నేడు సర్పంచిగా ప్రజలు ఆశీర్వదిస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో అభివృద్ధికి ముందుండి నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని సస్యశ్యామలంగా అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలియజేశారు. గ్రామ ప్రజలు తమకు ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణ రెడ్డి, మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు ఎం .రాజిరెడ్డి, డైరెక్టర్ తరిగొప్పుల శ్రీనివాస్, బత్తిని భాస్కర్ అన్నబోయినశ్రీధర్, ఏబిక్షపతి,ఏం.ముత్యం రెడ్డి ఈ.రమేష్. ఏ. ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పదవీ విరమణ సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 29 /కొత్తగూడెం ఏరియా: ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కొత్తగూడెం ఏరియాలోని వీకేసీఎం గనిలో విధులు నిర్వహించిన పి. వసంత కుమార్ (ఈ.పీ. ఆపరేటర్), టీ. రమేష్ బాబు (క్రషర్ ఆపరేటర్) పదవి విరమణ సందర్భంగా 2025 నవంబర్ 29 శనివారం ఘనంగా సన్మానించారు.

ఈ సన్మాన కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ ముఖ్య అతిథిగా హాజరై, పదవీ విరమణ చేసిన ఉద్యోగులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా ఎండి. రజాక్ మాట్లాడుతూ, వసంత కుమార్ మరియు రమేష్ బాబులు సుదీర్ఘంగా 41 సంవత్సరాలు సింగరేణి సంస్థలో పనిచేసి, ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచడంలో కృషి చేశారని కొనియాడారు. వీరు ఐఎన్టీయూసీ యూనియన్‌లో కూడా క్రియాశీలకంగా పనిచేసి, క్రమశిక్షణతో విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకున్నారని ప్రశంసించారు.పదవీ విరమణ అనంతరం వారిద్దరూ కుటుంబంతో సుఖంగా, సంతోషంగా ఉండాలని ఆ దేవుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, వారు ఇకముందు కూడా ఐఎన్టీయూసీ యూనియన్‌లో తమతో కలిసి పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ గోపు కుమార స్వామి, విప్లవకుమార్, భీముడు, భారత్, కాసర్ల సమ్మయ్య, కనకం కుమార, రామారావు, తోకల రామస్వామి, నాగమోహన్, లక్ష్మణ్ రాజు, దుర్గా సింగ్, కె. రవీందర్, రాజేంద్ర ప్రసాద రావు, ఎస్. ప్రసాద రావు, బుక్క శ్రీనివాస్, పిట్ల శ్రీనివాస్, మీ. హనుమంతు, మీ. శ్రీనివాస్, మీసా లక్ష్మీనారాయణ, మీ. పిచ్చయ్య, లీలా మనోహర్, మొహియుద్దీన్, ఫహీమ్ పాషా, గువ్వల శ్రీను, గొగ్గేల శ్రీను, బియ్యని ప్రసాద్, మీ. రాజేశ్వర్ రావు, బొక్క శ్రీను, బొడ్డుల శ్రీను, ఇల్లందుల శ్రీను, చారి, కొలుగూరి శ్రీనివాస్, ఎస్. బాబూరావు, శ్రీధర్, హైదర్ అలీ, ఆర్‌సీహెచ్‌పీ పిట్ శంకర్ బాబులిలి తదితర ఉద్యోగులు, యూనియన్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.



## అంతర్రాష్ట్ర ట్రేడింగ్ మోసం గ్యాంగ్‌ను భగ్నం చేసిన

# సైబరాబాద్ పోలీసులు

శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 29 (ప్రజాగొంతుక) : సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులు, బహిరంగంగా ఆన్‌లైన్ ట్రేడింగ్ స్కామ్‌లకు సహకరిస్తున్న, బ్యాంక్ అకౌంట్లు, చెక్ బుక్స్, సిమ్ కార్డులు సరఫరా చేసే ఒక వ్యవస్థీకృత సైబర్ మోసగాళ్ల నెట్‌వర్క్‌లో భాగమైన ఆరుగురిని అరెస్ట్ చేశారు. ఈ నెట్‌వర్క్ పలు రాష్ట్రాలలో కార్యకలాపాలు నిర్వహించారు. ఈ కేసు భారతీయ న్యాయ సంహిత (%దీచీూ) ూవష్ఱశీఅం 318(4), 319(2), 336(3), 338, 340(2) తీ/ష ూవష్ఱశీఅ% 3(5) అలాగే ఐటీ యాక్ట్ 2000లోని సెక్షన్ 66-%ణ% కింద రిజిస్టర్ చేయబడింది.మోడస్ ఆపరెండీ (నేర పద్ధతి)అప్పగించబడిన బ్యాంక్ అకౌంట్లు, సిమ్ కార్డులను నేరస్థులు ఫేక్ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లను నడపడానికి ఉపయోగించారు. బాధితులకు నకిలీ లాభాల స్క్రీన్‌షాట్లు, డ్యాష్‌బోర్డ్‌లు చూపించి, భారీ మొత్తాలు మ్యూల్ అకౌంట్లలో జమ చేయించారు. ఈ అకౌంట్ల ద్వారా భారీ మొత్తాల మనీ ట్రాఫికింగ్ జరిపి, కమీషన్ ద్వారా లాభాలు పొందారు.అరెస్ట్ అయిన వ్యక్తులు..వెనిగల్ల శ్రీనివాసరావు, 52 ఏళ్లు, %చీ=% జిల్లా, చిట్ట గణేష్, 45 ఏళ్లు, పశ్చిమ గోదావరి జిల్లా, గండ్లూరు నవీన్ కుమార్ రెడ్డి, 33 ఏళ్లు, అనంతపురం జిల్లా, సత్తూరి రాజేష్, 41 ఏళ్లు, మెడ్చల్ జిల్లా,మడ్డిరల్ల సుధీర్, 50 ఏళ్లు, కృష్ణా జిల్లామొహమ్మద్ అష్రఫ్, 39 ఏళ్లు, హైదరాబాద్ వెనిగల్ల శ్రీనివాసరావు, చిట్ట గణేష్ %-% బ్యాంక్ అకౌంట్లు మరియు సిమ్ కార్డులు సేకరించేవారు. గండ్లూరు నవీన్ కుమార్ రెడ్డి %-% అకౌంట్ హోల్డర్లను గుర్తించి, డాక్యుమెంటేషన్ నిర్వహించేవారు. సీజ్ చేసిన మొబైల్ ఫోన్ల ఫోరెన్సిక్ విశ్లేషణలో 60 చెక్ లీఫ్ ఇమేజ్‌లు, దేశవ్యాప్తంగా 400 సైబర్ ఫ్రాడ్ కేసులకు సంబంధించిన వివరాలు బయటపడ్డాయి. నిందితులనుండి 7 మొబైల్ ఫోన్లు3 చెక్ బుక్స్,11 సిమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ చేసిన ఆరుగురిని పోలీస్ కస్టడీకి తీసుకుని, కేసు తదుపరి దర్యాప్తు సాగుతోంది. ఇంకా పరారీలో ఉన్న నిందితులను పట్టుకునే పనులు కొనసాగుతున్నాయి. ఈ కేసును ఇన్‌స్పెక్టర్ జి.విజయ్ కుమార్,ఇన్‌స్పెక్టర్లు దుర్గ, డి. పళవెల్లి, సందీప్,సీసీపీ ఎస్ ఏసీపీ (సైబర్ క్రైమ్స్) ఎ. రవీంద్ర రెడ్డి డి.ఎస్.పి పర్యవేక్షణలో, డి.సి.పి (సైబర్ క్రైమ్స్) వై.వి.ఎస్. సుదీందర్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నారు.


RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






# పోచన్నపేటకాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కొయ్యడి శ్రీనివాస్ గౌడ్

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం, పోచన్నపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కొయ్యడి శ్రీనివాస్ గౌడ్ ను జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి, యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ,నాయకులు మద్దతు పలికారు. సర్పంచి ఎన్నికలో పోచన్నపేట గ్రామంలో మెజార్టీ గెలుపు లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని, కష్టపడాలని గ్రామ శాఖ అధ్యక్షుడు అక్కిరెడ్డి శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అభ్యర్థిగా నియమితమైన కొయ్యడి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల, ప్రజల అండదండలతో గెలిచి, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని మాటిచ్చారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించడానికి ముందు ఉంటానని తెలియజేశారు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. గ్రామ శాఖ అధ్యక్షుడు ఆధ్వర్యంలో భీమగోని రాములు ,ఆరే వెంకటయ్య, ఆరె పాండు, పోతుల కిష్టయ్య, మంత్రి సిద్ధులు, పాముకుంట నరసయ్య, తాండూరి భాను, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండలం అధ్యక్షుడు నల్ల మహేందర్, రాముని మదన్మోహన్, శివరాములు, దాత్రపు నరేష్,కోక్కలకొండ బాబు, మేకల ఉపేందర్ రెడ్డి, ఇస్మాయిల్, జూల కృష్ణ, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.



# గంగపురం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ఎడ్ల మధుసూదన్ రెడ్డి...



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే వ్యక్తి ఎడ్ల మధుసూదన్ రెడ్డిని జనగామ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు గంగపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన నాయకులకు, కృతజ్ఞతలు తెలుపుతూ ,ప్రజల ఆశీర్వాదం తో సర్పంచ్ ఎన్నికలలో గెలిచి గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా ముందుండి నడిపిస్తానని తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల నర్సింలు,ఉమాపతి, ఎడ్ల గాలి రెడ్డి, బందరం క్రాంతి ,గోపగొని యాదగిరి, బందారం చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.